బీరుతో బతుకు బేజార్..

-అతిగా సేవిస్తే అనారోగ్యం పాలయ్యే అవకాశం
-నగరంలో పెరుగుతున్న బీరు అమ్మకాలు
-వేసవి దృష్ట్యా మందుబాబులను హెచ్చరిస్తున్న డాక్టర్లు

హైదారబాద్,మార్చి 9,ప్రభాతవార్త:
మద్యం ప్రియులకు బీరంటే చాలా మక్కువ. ఏమైనా బ్రాందీ విస్కీ తాగుతున్నామా బీరేక దా అని చాలా మంది సమర్థించుకుంటారు. కానీ బీరులోనూ ఆల్కమాల్ ఉటుంది. 650 మి.లీ బీరులో 5శాతం నుండి 7.5శాతం ఆల్కాహాల్ ఉంటుంది.కొంత మంది అయితే బీరుతాగితేనే ఏం కాదనే భావనతో పోటీపడీ మరి సీసాల మీద సీసాలు లాగిస్తుంటారు.కానీ తాగినఅలా నిత్యం బీర్లు సేవించడం వల్ల ఒంట్లో చేరిన కొవ్వు పొట్టలో నిల్వ ఉంటుంది. ఫలితంగా స్థూలకాయం వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత వేసవి దృష్ట్యా కడుపు చల్లధనం కోసం బీరు తాగితే బేజారవుతారంటున్నారు.

అధికంగా తాగితే అనారోగ్యమే...

మద్యం ప్రియులు క్రమం తప్పకుండా బీరు సేవిస్తే అనారోగ్యాల భారిన పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో..బీరులో ఉండే ఆల్కాహాల్ అధికమైతే కాళ్లు చేతులు తిమ్మిర్లు రావడం, మొద్దుబారిపోవడం వంటివి జరుగుతాయి. దీని ప్రభావం మెదడుపై పడటం వల్ల ఆలోచన శక్తి తగ్గిపోతుంది. కొన్ని సార్లు మెదడులో రక్త స్రావం జరిగే ప్రమాదం సైతం ఉంటుంది. బీర్ల మూలానా ఎక్కువ సార్లు మూత్రానికి వెళ్లవలసి వస్తుంది. దీనివల్ల శరీరంలోని సోడియం, పొటాషియం బయటికి పోతాయి.ఫలితంగా తీవ్రమై హైడ్రెషన్‌కు దారితీసే ప్రమాదం ఉంటుంది. రోజుకు 90మి.లీ కంటే ఎక్కువగా ఆల్కాహాల్ తీసుకుంటే కాలేయంపై నేరుగా ప్రభావం చూపుతుందని వైద్యులు పేర్కొన్నారు.

రోజురోజుకు పెరుగుతున్న అమ్మకాలు..

వేసవి కాలం దృష్ట్యా చల్లధనాన్ని కోరుకునే మద్యం ప్రియులు బీర్లపై ఎక్కువగా మక్కువగా చూపుతున్నారు.చిన్నా పెద్ద అనే తేడా లేకుండా తెగతాగేస్తున్నారు. ప్రధానంగా యువత బీర్లవైపే మొగ్గుచూపుతున్నారనడంలో అతిశయోక్తిలేదు. సాధారణరోజుల్లో ఒక్కో మద్యం దుకాణం 20 పెట్టెలు అమ్మడం గగణమని కానీ, వేసవి దృష్ట్యా ఒక్కో మద్యం దుకాణంలో 45కు పైగా అమ్మకాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. దీన్ని బట్టి బీర్లు ఏవిధంగా తాగుతున్నారో అర్థమౌతుంది. అతిగా బీరు సేవిస్తే లివర్ చెడిపోయే ప్రమాదం ఉంటుందని డాక్టర్లు అభిప్రాయ పడుతున్నారు.అయితే చాలా మంది బీరులో ఆల్కహాల్ తక్కువగా ఉంటుదనుకుంటారు.కానీ అది చాలా పొరపాటు. బీరులో ఆల్కహాల్ పర్సంటేజ్ తక్కువగా ఉన్నా..సమస్య తలెత్తడం ఖాయం. అలాగే బీరు మూలానా బ్రెయిన్‌పై కూడా ఎఫెక్ట్ పడుతుంది. చేతులు వనకడం,రక్తహీనతకు గురికావడం వంటివి చోటుచేసుకుంటాయి. వేసవిలో మద్యానికి దూరంగా ఉంటేనే మంచిదని డాక్టర్లు అభిప్రాయపడుతూన్నారు.

హైదరాబాద్ వార్త

మల్కాజిగిరి నగరపాలక సంస్థలో ప్రజావాణి

-హాజరైన కమిషనర్ వినయ్ క్రిష్ణారెడ్డి

హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త

మల్కాజిగిరి నగరపాలక సంస్థ (ఎంఎంసి) ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు అన్ని విభాగాల విభాగాధిపతులు, జోనల్, సర్కిల్ కార్యాలయాలలో సంబంధిత జడ్సీలు, డిసిలు పాల్గొన్నారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ టి. వినయ్ క్రిష్ణారెడ్డి అన్ని విభాగాల విభాగాధిపతులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా పౌర సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో 24 ఫిర్యాదులు అందాయి.వాటిలో ఒకటి స్పొర్ట్స్ విభాగం, ఒకటి రెవెన్యూ, 17 టౌన్‌ప్లానింగ్ విభాగానికి తదితర ఫైనాన్స్, పారిశుధ్యం, అర్బన్ బయోడైవర్సిటీ,విజిలెన్స్ సంబంధించిన ఫిర్యాదులు నమోదయ్యాయి. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి సమస్యను అధికారులు సమగ్రంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమయానికి స్పందించాలని ఆయన సూచించారు

ఎంఎంసిలో ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, చిత్రంలో అదనపు కమిషనర్ సి.ఎన్.రఘుప్రసాద్ తదితరులు

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం..

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ సోమవారం ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారికంగా ప్రారంభించారు. మహిళా సంఘాల ఆర్థిక సాధికారతను బలోపేతం చేయడంతో పాటు మున్సిపల్ ఉద్యోగులు ప్రజలకు తక్కువ ధరల్లో పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ఈ క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. క్యాంటీన్ ప్రారంభోత్సవం అనంతరం కమిషనర్ వివిధ విభాగాల అధిపతులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన ఆహార సేవలు అందించడమే కాకుండా మహిళా సాధికారతను పెంపొందించే ఈ తరహా కార్యక్రమాలు సమాజ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తాయని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అవసరమైన చోట ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను ప్రారంభించాలని పట్టణ అభివృద్ధి విభాగం అధికారులను ఆదేశించారు.

నాసిరకం చిరుతిళ్లపై నియంత్రణ కరవు

-కల్తీ నూనెలతో తినుబండారాల తయారీ
-ప్యాకింగ్‌కు ఆకర్షితులవుతున్న చిన్నారులు
-అధికారులు పట్టించుకోకపోతే పెను ప్రమాదమే..

హైదరాబాద్, మార్చి 9,ప్రభాతవార్త:
పీలే గాలి..తినే తిండి..తాగే నీరు ఇలా అన్ని కల్తీమయం.డబ్బు సంపాదించేందుకు పలువురు అక్రమ మార్గాలు అనుసరిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. అచ్చం అసలు పోలిన విధంగా నకిలీవి తయారు చేసి జనం మీదకు వదులుతున్నారు. ఆఖరుకు చిన్నారుల ఆహారాన్ని సైతనం కల్తీ చేస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. చాక్లెట్, బిస్కెట్ చిప్స్, నూడిల్స్, బేకరీ ఫుడ్స్, డ్రైఫ్రూట్స్ ఆదేదీ కల్తీకి అనర్హం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. వాస్తవం తెలియక తల్లిదండ్రులు పిల్లలకు కోరిందే తడవుగా ప్రేమతో తినిపిస్తూ ఆనారోగ్యం పాలు చేస్తున్నారు. వస్తువేదైనా ఆకర్షనీయంగా కనిసిస్తే చాలు చిన్నపిల్లలు ఆకర్షితులవుతారు. ఇదే అదునుగా భావిస్తున్న పలు కంపెనీలు కల్తీ పరదార్థాలతో మార్కేట్లోకి విస్తురిస్తున్నాయి. ప్రధానంగా విద్యాసంస్థలు ఉన్న ప్రాంతాల్లోని దుకాణాలలో ఇవి ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో వీటిని తిన్న విద్యార్థులు, చిన్నపిల్లలుఅనారోగ్యం భారినపడి ఆసుపత్రి పాలవుతున్నారు. రంగురంగు ప్యాకేట్ల రూపంలో ఈనకిలీ చిరుతిళ్లు కనిసిస్తుండటంతో చిన్నపిల్లలు అవే కావాలని మారం చేస్తున్నారు మార్కెట్‌లో పుట్టగొడుగుల్లా విషపూరితమైన రసాయనాలతో కూడిన చిరుతిళ్లు పుట్టుకొచ్చి పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. ఇలాంటి ఆహార పదార్థాల

ను రాజేంద్రనగర్ సమీపంలోని కాటేదాన్‌లో గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి ఇతర ప్రాంతలకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈనాసీరకం తినుబండారాలపైనే రోజూ లక్షల్లో వ్యాపారం జరుగుతుందంటే అతియశయోక్తి కాదు. ముఖ్యంగా శివారు ప్రాతమైన ఎల్బీనగర్,బిఎన్‌రెడ్డి, సంతోష్‌నగర్, అలాగే బాల్‌నగర్,షాపూర్ మల్లాపూర్ లాంటి ప్రాంతాల్లో ఇలాంటి నాసీరకమై కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.అయినా సంబంధిత కల్తీ నియంత్రణ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

పుట్టగొడుగుల్లా నాసీరకం తినుబండారాలు..

మంచి కంపెనీకి చెందిన చిప్స్ 100గ్రాములకు 20 రూపాయలు అని ప్యాకేట్ మీద ప్రకటిస్తే .. స్థానికంగా తయారైన చిప్స్‌కేవలం 10రూపాయలకే అందుబాటులో ఉంచుతున్నాయి. అయితే ఈచిప్స్‌లో నాణ్యత ఎంత వరకు ఉంటుందనేది ప్రశ్నార్థకం, క్వాంటిటీ ఎక్కువగా వస్తుండటంతో వీటని కొనుగోలు చేసేందుకు అందరూ ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.మార్కెట్‌లో బ్రాండెడ్ కంపెనీలను మినహాయిస్తే పలు నాసీరకం కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. తినుబండారాలకు రంగులు, చాట్ మసాల వేసి రంగు రుచిని జోడిస్తున్నారు. దీంతో పిల్లలు వాటినే ఇష్టంగా తింటున్నారు. పిల్లలు కూడా ఒకసారి అలవాటు పడ్డారు అంటే మళ్లీ వాటిని మరవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

రంగురంగుల బొమ్మలు..కనిపించని చిరునామాలు

చిన్నారులను ఆకర్షించేందుకు రకరకాల బొమ్మలను ముద్రించి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఇంకా కొన్ని ప్యాకేట్లలో రూపాయి కాయిన్స్, చిన్న చిన్న బొమ్మలు పెట్టి ప్యాకింగ్ చేస్తున్నారు. తయారు చేసే తినుబండారాలపై హైదరాబాద్, మేడ్చెల్,రంగారెడ్డిలకు చెందిన కంపెనీలుగా పేర్కొంటూ.పేరు, పదార్థం,బరువు మాత్రమే ముద్రిస్తున్నారు. ఎక్కడకూడా గడువుతేదీ, సంప్రదించాల్సిన నెంబర్లు ఉండకుండడా జాగ్రత్త పడుతున్నారు. ఎక్కువగా కిరణాలు,గల్లీ దుకాణాల్లో ఈనాసీరకం పదార్థాలను సరఫరా చేస్తున్నారు. మరీ కొందరు పెద్ద కంపెనీల పేర్లను ప్యాకేజీపై ముద్రిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు.నిజానికి చిరుతిళ్ల తయారీదారులు తప్పనిసరిగా ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవాలి. ఆహార పదర్థాల నిపుణులను, న్యూట్రీషియన్స్‌తో ఎప్పటికప్పుడు తయారీ పదర్థాలను పరీక్షించాలి.ఇలా అన్ని నిబధనలు పాటించిన వారికే ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి అనుమతి లభిస్తుంది.కానీ తయారీ దారులు ఇవేవీ పాటించకుండా ఇష్టారాజ్యంగా చిరుతిళ్ల ఉత్పత్తి చేసి దందా కొనసాగిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించిన కల్తీ చిరుతిళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-ఆఫీసులోని ఫైళ్ల పరిష్కారం వేగంగా కొనసాగాలి : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్, మార్చి 9,ప్రభాతవార్త:
జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని అలాగే కార్యాలయాల్లోని ఫైళ్ళ పరిష్కరణ కార్యక్రమం వేగవంతంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ హరిచంద్రన దాసరి అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆసిఫ్ నగర్ తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ కార్యాలయం,అలాగే పైళ్ల పరిష్కారాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని మార్చి 6 నుండి మార్చి 15 వరకు ఈ కార్యక్రమం అన్ని ప్రభుత్వ కార్యాలయంలో వేగవంతంగా కొనసాగాలని అధికారులను ఆదేశించారు. తదుపరి కార్యాలయ గదులు పరిసర ప్రాంతాలను పరిశీలించి కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను స్వీకరించి పరిష్కరించాలని తాసిల్దార్‌ను ఆదేశించారు.

విద్యార్థులకు కళ్ళజోళ్ళు అందించడం అభినందనీయం : కలెక్టర్

విద్యార్థులు విద్యాబోధనపై ఏకాగ్రతను పెంచుకొని లక్ష్యంతో మంచి ఉన్న స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమ వారం ఆసిఫ్ నగర్ విజయనగర్ కాలనీలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యూ టౌన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళ్ళజోడు పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు టీవీ, కంప్యూటర్, ల్యాప్టాప్, సెల్ ఫోన్స్ వాడకం తగ్గించి విద్య పై ఎక్కువగా ఏకాగ్రత పెంచుకోవాలని

ఆసీఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి తదితరులు

కలెక్టర్ సూచించారు. ఇటీవల కంటి సమస్యలు ప్రతి విద్యార్థిలో రావడం బాధాకరమని విద్యార్థులు పాలు, క్యారెట్ గుడ్లు, ఫిష్ మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించా రు. ఈ పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వ హించగా దాదాపు 165 కు పైగా కంటి సమస్యలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, తాసిల్దార్ జ్యోతి, డిప్యూటీ డిఇఓ బాలు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, కంటి వైద్యులు అబ్దుల్ ఖదీర్, ట్రెజరర్ మొహమ్మద్ నియాజ్ అహ్మద్ , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వారం రోజులు పారిశుధ్యంపై ప్రత్యేక ఫోకస్ పెట్టండి

-ఉదయం 5.30 కే ఫీల్డ్‌లోకి వెళ్ళి క్షేత్రస్థాయిలో పరిశీలించండి
-గ్రూప్-1 ట్రైనీ మున్సిపల్ కమిషనర్‌లకు ఆర్.వి.కర్ణన్ సూచన

హైదరాబాద్, మార్చి 9,ప్రభాతవార్త:
ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జీహెచ్ఎంసీ లో వచ్చే 6 రోజులు పారిశుద్ధం పై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని గ్రూప్-1 ట్రైనీ మున్సిపల్ కమిషనర్ లకు కమిషనర్ సూచించారు. సోమవారం సాయంత్రం జీహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో పారిశుద్ధం కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు నియామకమైన 18 మంది గ్రూప్-1 ట్రైనీ మున్సిపల్ కమిషనర్‌లతో కమిషనర్ సమావేశమయ్యారు. తమకు కేటాయించిన ప్రాంతంలో ఎంతమంది సానిటేషన్ వర్కర్స్, సూపర్ వైజర్‌లు ఉన్నారు ? క్షేత్రస్థాయిలో విధులకు ఎంతమంది హాజరయ్యారు. అనే డేటాను ట్రైనీ మున్సిపల్ కమిషనర్‌లు సేకరించాలన్నారు. ఎన్ని సాట్ వాహనాలు, ఎన్ని రాంకీ వాహనాలు సానిటేషన్ కోసం ఉపయోగిస్తున్నారో నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఇతర కార్యకలాపాల కోసం ఉపయోగిస్తున్న వాహనాల వివరాలను సేకరించాలన్నారు. ప్రతిరోజు క్షేత్రస్థాయిలో తాము గమనించిన అంశాలకు సంబంధించి ఒక పేజీ నోట్‌ను తనకు సమర్పించాలని కమిషనర్ సూచించారు. అలాగే వచ్చే ఆరు రోజులు ప్రతి రోజు సాయంత్రం గ్రూప్-1 ట్రైనీ మున్సిపల్ కమిషనర్‌లతో వెబ్ ఎక్స్ మీటింగ్ నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు.ఇక్కడ పనిచేసిన అనుభవం క్షేత్రస్థాయిలో గ్రూప్-1 ట్రైనీ మున్సిపల్ కమిషనర్‌లకు రానున్న రోజుల్లో ఉద్యోగ విధులను సమర్థవంతంగా నిర్వర్తించడంలో ఉపకరిస్తుందని కమిషనర్ తెలిపారు. సమావేశంలో అదనపు కమిషనర్‌లు మందా మకరందు, రవికిరణ్‌లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అదనపు కమిషనర్ రవికిరణ్ తదితరులు

బైక్‌ను ఢీకొట్టి ఈడ్చుకెళ్లిన కారు...

- ఇద్దరు యువకులకు గాయాలు

చార్మినార్,మార్చి 9 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిఎంఆర్ పార్కింగ్ సమీపంలో ఆదివారం రాత్రి ఓ కారు బీభత్సం సృష్టించింది.ఈ సంఘటనలో ఇద్దరు యువకులు స్వల్ప గాయా పాలయ్యారు.కాగా కారు నడుపుతున్న సమయంలో ఓ బ్యాంక్ మేనేజర్ మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. .మైలార్‌దేవ్‌పల్లి ఎస్ఐ రవీందర్ రెడ్డి కథనం ప్రకారం.....షాద్‌నగర్‌కు చెందిన ముజాహిద్ (23). సర్పరాజ్ (22),హుస్సేన్ (22),సమీర్ (23)లు కలిసి రెండు ద్విచక్ర వాహనాలపై ఆదివారం రాత్రి చార్మినార్ వద్ద వస్త్రాలు ఖరీదు చేయటానికి వెళుతున్నారు.నాగోల్ ప్రాంతానికి చెందిన ఓ బ్యాంక్ మేనేజర్ కిశోర్ బ్యాంక్‌లో పని చేస్తున్న తన స్నేహితుడుతో కలిసి పల్లె చెరువు ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన విందు కార్యక్రమానికి వచ్చాడు.ఫంక్షన్ అనంతరం బ్యాంక్ మేనేజర్ కిశోర్ తన స్నేహితుడుతో కలిసి కారును నడుపుకుంటూ జిఎంఆర్ పార్కింగ్ రహదారి మీదుగా నాగోల్ వైపు వెళుతున్నాడు.అదే సమయంలో షాద్‌నగర్‌కు చెందిన ముజాహిద్. సర్పరాజ్,హుస్సేన్,సమీర్‌లు రెండు ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేస్తున్నారు.కాగా మద్యం మత్తులో ఉన్నబ్యాంక్ మేనేజర్ కారు అతి వేగంగా నడిపి ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాలను ఢీకొట్టాడు.ఈ సంఘటనలో ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలు అయ్యాయి.కాగా ద్విచక్ర వాహనం హ్యాండిల్ కారు కింద ఇరుక్కు పోవటంతో సంతోషనగర్ వరకు ఈడ్చి కెళ్లింది.కాగా సంతోష్‌నగర్ వద్ద కొంత మంది కారును ఆపి కారు అద్దాలు పగల కొట్టడంతో పాటు బ్యాంక్ మేనేజర్ కిశోర్,అతని స్నేహితుడిపై దాడి చేశారు.గాయాల పాలైన ఇద్దరు ప్రైవేట్‌ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవీందర్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

ఇందిరాపార్క్‌లో జిహెచ్ఎంసి కమిషనర్ ఆకస్మిక తనిఖీ

-పార్క్‌లో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని ఆదేశం
-చిల్డ్రన్ ప్లే ఏరియా మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తేవాలని సూచన

హైదరాబాద్, మార్చి 9,ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలోభాగంగా నగరంలో పారిశుద్ధం, పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌విికర్ణన్ సోమవారం ఇందిరాపార్క్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందిరా పార్క్‌లోని పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి అక్కడ పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలు ను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. పార్క్‌లో ఉన్న పిల్లల ప్లే ఏరియా కు మరమ్మతులు చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇందిరా పార్క్‌ను శుభ్రంగా, ప్రజలను ఆకర్షించేలా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని కమిషనర్ దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ మంగతాయారు, కవాడిగూడ డిప్యూటీ కమిషనర్ పుష్పలత, అర్బన్ బయోడైవర్సిటీ, సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరాపార్కును పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్‌వి.కర్ణన్, జోనల్ కమిషనర్ మంగతాయారు తదితరులు

అక్రమ షెడ్ నిర్మాణాలపై మున్సిపల్ చర్యలు

కొంపల్లి, మార్చి 9, ప్రభాతవార్త

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొంపల్లి సర్కిల్ 56లో అక్రమంగా నిర్మించిన షెడ్ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. కొంపల్లి, దూలపల్లి ప్రాంతాల్లో అనుమతి లేకుండా నిర్మించిన షెడ్‌లను గుర్తించి, జెసిబి సహాయంతో సోమవారం కూల్చివేశారు. డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణా రెడ్డి ఆదేశాల ప్రకారం, టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది సంయుక్త తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేకుండా నిర్మించిన షెడ్‌లను గుర్తించి, మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవన్నీ తొలగించడంలో వారు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణా రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేకుండా ఎలాంటి షెడ్‌లు లేదా నిర్మాణాలు చేయరాదని ప్రజలకు స్పష్టంగా హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

షెడ్లు కూల్చివేసిన దృశ్యం

ప్రజావాణి ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

-అధికారులకు సిఎంసి కమిషనర్ సృజన ఆదేశం

ప్రజావాణి ఫిర్యాదుల కౌంటర్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ సృజన తదితరులు

హైదరాబాద్, మార్చి 9,ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం న్యాక్‌లోని సిఎంసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. నగర పౌరులు తమ సమస్యలను ప్రజావాణిలో ఉన్నతాధికారులకు వివరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో 24 ఫిర్యాదులు రాగా ఇందులో ఎక్కువగా టౌన్ ప్లానింగ్ కి సంబంధించిన ఫిర్యాదులు, మిగతావి టిడిఆర్, చెరువుల బఫర్ జోన్, శానిటేషన్‌కు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో డయాబెటిస్ మందుల కొరత

-నోవోమిక్స్30 ఇన్సులిన్ సరఫరా పెంచాలని మంత్రి దామోదరకు వినతి

జూబ్లీహిల్స్, మార్చి 9, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులు, డిస్పెన్సరీలు మరియు ఆరోగ్య కేంద్రాల్లో డయాబెటిస్‌కు అవసరమైన కీలక మందులు అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ నాయకుడు జంజిరాల రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో నోవోమిక్స్ 30 ఇన్సులిన్‌తో పాటు ఇతర అవసరమైన డ యాబెటిస్ మందులను ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిరం తరం అందుబాటులో ఉం చాల ని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసిం హకు వినతిపత్రం సమర్పించారు.వినతిని స్వీకరించిన మంత్రి సంబదిత లేఖను అధికా రులకు పంపి మందులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

హెచ్ఎంఎటి నగర్ చెరువులో గుర్రపు డెక్కల తొలగింపు పనులకు శ్రీకారం

నాచారం మార్చి 9 ప్రభాతవార్త : నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనిప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చెరువు సుందరీకరణతో పరిసర ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. చెరువును పరిశుభ్రంగా ఉంచడం ద్వారా స్థానిక ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు సోమ భావన గౌడ్, నాచారం 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, ప్రకాశ్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

99 రోజులు యాక్షన్ ప్లాన్‌ను పరిశీలించిన మాజీ కార్పొరేటర్

పూడిక తీత పనులను పరిశీలిస్తున్న శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, మార్చి 9 ప్రభాతవార్త: ప్రభుత్వం చేపట్టిన 99 రోజులు యాక్షన్ ప్లాన్‌ను అధికార యంత్రాంగం సమర్ధవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో బాగంగా డివిజన్ పరిధిలోని లక్ష్మీ కళామందిర్ ప్రాంతంలో ఉన్న నాలాలోని పూడికతీత పనులను ఆమె పరిశీలించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో బాగంగా ప్రభుత్వం చేపట్టే పనులకు తన సహకారం ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ప్రేమ్, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు అండగా ప్రభుత్వం : కలెక్టర్ మను చౌదరి

దివ్యాంగులకు ఎలక్ట్రికల్ బైక్స్ బహుకరించిన కలెక్టర్

అల్వాల్, మార్చి 9 ప్రభాతవార్త: వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వ సహకారం ఎల్లవేళాలా ఉంటుందని జిల్లా కలెక్టర్ మను చౌదరి పేర్కొన్నారు. సోమవారం అల్వాల్ సఖి కేంద్రం వద్ద వికలాంగులకు ఎలక్ట్రికల్ బైక్స్, వీల్ చైర్లు, ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్‌లు ఆయన అందించారు. వికలాంగులు ప్రభుత్వం పరంగా అందుతున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫయాజ్ అహ్మద్, ఆర్డీఓ శ్యాం ప్రకాష్, అల్వాల్ తహసీల్దార్ రాములు, డిపిఆర్ఓ స్వర్ణలత, సిఐ ప్రశాంత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

యువతులు నాయకత్వ లక్షణాలతో ఎదగాలి : డా.శాంతా సిన్హా

చందానగర్‌లో మహిళాదినోత్సవ వేడుకలను ప్రారంభిస్తున్న ఎంవీ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ శాంతాసిన్హా,సరోజ్ బజాజ్ తదితరులు

శేరిలింగంపల్లి,,మార్చి 9 ప్రభాతవార్త

సమాజంలో యువతులు నాయకత్వ లక్షణాలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రముఖ శిశు హక్కుల కార్యకర్త,ఎంవీ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ శాంతాసిన్హా ఉద్బోదించారు. మహిళా దక్షత సమితి విద్యాసంస్థల ఆధ్వర్యంలో మహిళాదినోత్సవాలను ఉత్సహంగా నిర్వహించి వివిధ రంగాల్లో ప్రతిభను చూపిన మహిళా నాయకులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన ఎంవీ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి, ప్రముఖ శిశు హక్కుల కార్యకర్త డాక్టర్ శాంతా సిన్హా మాట్లాడుతూ.. మానవ సమాజంలో స్త్రీ శక్తి ఎంతో కీలకమైనదని, ఆదునిక సమాజంలో స్త్రీలు అన్నిరంగాల్లో ఉన్నతస్థానాలకు ఎదుగుతున్నారని అన్నారు. యువతుల్లో జ్ఞానం,విలువలు, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు పెంపొందించే దిశగా మహిళాదక్షత సమితి చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నారు. మహిళా దక్షత సమితి అద్యక్షురాలు డాక్టర్ సరోజ బజాజ్ మాట్లాడుతూ. మహిళల సాధికారతకు విద్య అత్యంత బలమైన పునాదివంటిదన్నారు. విద్యార్థినులు తమ శక్తి,సామార్థ్యాలపై నమ్మకం పెంచుకుని క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలనే తపన పెంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈశ్వర్ లక్ష్మీ,సీనియర్ వైద్యనిపుణురాలు డాక్టర్‌సరోజ్ తపాడియా, రూబరు సంస్థ సీఈఓ మోనిషా వేమవరపు, మోడల్ ఎన్ ఇండియా సీనియ్ డైరెక్టర్ పద్మాక్షి నాగరాజ్, మహిళా దక్షతా సమితి సంస్థ ప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపాల్,పాల్గొన్నారు.

సాహిత్య జగత్తులో నవ్యమార్గాన్ని సృష్టించిన ఎమ్మెస్ కథలు

: ప్రఖ్యాత సినీగేయ కవి, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న చంద్రబోస్ సుచిత్ర దంపతులు, తనికెళ్ళభరణి, చినవీరభద్రుడు, సూర్యప్రకాష్ ఎలనాగ తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 9 ప్రభాతవార్త : నవ్యాంధ్ర సాహిత్య జగత్తులో నవ్యమార్గాన్ని సృష్టించినవి ఎమ్మెస్.సూర్యనారాయణ కథలు అని ప్రఖ్యాత సినీగేయ కవి, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ అన్నారు. ప్రముఖ సాహితీ విద్వన్మణి వాడ్రేవు చినవీరభద్రుడు సభాధ్యక్షతన అక్షజ్ఞ పబ్లికేషన్స్ ప్రచురించిన ఎమ్మెస్.సూర్యనారాయణ కథలు పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథులుగా హాజరైన చంద్రబోస్, సుచిత్ర దంపతులు విశిష్ట అతిథులు ప్రముఖ నటుడు, సాహితీ తత్త్వమణి తనికెళ్ళభరణి, పొన్నాడ సూర్యప్రకాష్, ప్రముఖ రచయిత, కాలమిస్ట్ తాడి ప్రకాష్, సాహితీవేత్త, అనువాదకుడు ఎలనాగ, ప్రచురణకర్త అక్షజ్ఞ వెంకట్, దార్ల పాపయ్యాచారి తదితరులతో కలిసి ఎమ్మెస్.సూర్యనారాయణ కథలు పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 1985 నుండి 2025 వరకు వ్రాసిన 28 కథల సంకలనంగా వెలుగు చూసిన ఈ పుస్తకం లోపలినది కథతో ప్రారంభమై దిని మల్లించిన చేతులుతో కథతో ముగిసిందన్నారు. పరిమాణంలో కథలన్నీ చిన్నవే అయినప్పటికీ పరిణతిలో గొప్పవని సాహిత్య విమర్శకులు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా వక్తలు రచనా పటుత్వంపై ప్రశంసలు కురిపించారు. తన జీవన విధానం, కథాకథనం సంవిధానం విభిన్నంగా ఉంటాయని, లోతైన బరువైన అంశాలతో వక్రోక్తితో సాగిన ఎమ్మెస్ రచన అనుపానమని అభిప్రాయపడ్డారు.

డాక్టర్.నాగ్‌నాధ్ మాశెట్టికి అవార్డు ప్రధానం



నాగ్‌నాధ్ మాశెట్టికి అవార్డు ప్రధానం చేస్తున్న దృశ్యం

చార్మినార్,మార్చి 9 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ కోకరవాడి ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త,తెలంగాణ బసవ కేంద్రం అధ్యక్షులు,డాక్టర్ నాగ్‌నాధ్ మాశెట్టికి నగరంలో జరిగిన కార్యక్రమంలో వీర శైవ వైభవ్ సామ్రాట్ గోల్డ్ మెడల్ అవార్డును (2026)ను శ్రీ చాముండేశ్వరీ అనుగ్రహ పీఠాధిపతి బ్రహ్మశ్రీ డాక్టర్ ,శ్రీ కృష్ణ చాముండేశ్వరీ మహర్షి ప్రధానం చేశారు.సర్.సి.వి.రామన్ అకాడమీ,రుద్రాక్ష వైభవం అధ్యాత్మిక పీఠం తరుపున సువర్ణ ఘంటా కంకణం,గోల్డ్ మెడల్ అవార్డును నాగ్‌నాధ్ మాశెట్టికి అందజేసి శాలువ కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్ అక్రమార్కులపై ఎసిబి అధికారులు చర్యలు తీసుకోవాలి : కొండల్‌రెడ్డి

శేరిలింగంపల్లి, మార్చి 9 ప్రభాతవార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని జంట సర్కిళ్లలో టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడుతున్న అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఏబీసీ డీఐజీ చారు సిన్హాకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్బంగా బద్దం కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని డోయన్స్ కాలనీ, సుదర్శన్ నగర్,విస్పర్ వాల్యా సర్వేనంబర్ 48, మదీనాగూడ, శిల్పాగార్డెన్,కాంట్రాక్టర్స్ క్లబ్ కార్యాలయం,కొండాపూర్ చుట్టుపక్కల వివిధ కాలనీల్లో అక్రమంగా బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయన్నారు. వీటిపై ఎన్నిసార్లు ఉన్నతాదికారులకు ఫిర్యాదులు చేసినా అక్రమాలకు పాల్పడుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులపై ఏలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. కొండాపూర్, కొత్తగూడ, రాజరాజేశ్వరి నగర్, రాఘవేంద్రనగర్, శ్రీరాంనగర్,నానక్‌రాం గూడ, టీఎన్‌జీఓ కాలనీ, గౌలిదొడ్డి,గచ్చిబౌలి,గోపన్‌పల్లి, యంఐజీ,నల్లగండ్ల తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నా అక్రమ నిర్మాణదారుల వద్ద డిప్యూటి కమిషనర్,సిటీ ప్లానర్, ఏసీపీ,టీపీఎస్, చైన్‌మెన్ల వరకు లక్షల రూపాయలు లంచాలు తీసుకుని డివియేషన్ లేకుండా అక్యూపెన్సీ సర్టిఫికెట్లు ఇచ్చి అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆయా కాలనీల్లో 50, 100,200 గజాల స్థలంలో 5ప్లస్ 1 ఫ్లోర్లు అక్రమంగా నిర్మాణాలను చేయటంతో ఏదైనా ప్రమాదం జరిగితే విలువైన ఆస్థినష్టంతో పాటు ప్రాణనష్టం కూడా జరుగుతున్నాయన్నారు. కొందరు ఇంటి అనుమతులు తీసుకుని వ్యాపార సముదాయాలు, హస్టల్స్ తదితర నిర్మానాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సదరు ప్రాతాల్లో అధికారులు ఇచ్చిన అనుమతులపై అక్యూపెన్సీ సర్టిఫికెట్లపై సమగ్రమైన విచారణ చేస్తే చాలా విషయాలు తేటతెల్లమవుతాయన్నారు. మాదాపూర్ డివిజన్ అయ్యప్ప సొసైటీ,గోకుల్ ప్లాట్స్,అంజయ్యనగర్, సిద్ధిక్‌నగర్, మాతృశ్రీనగర్, మైత్రినగర్,హాఫీజ్‌పేట్, ఖానామెట్, మాదాపూర్, పీజేఆర్‌నగర్;నందిహిల్స్, దర్గా తదితర ప్రాంతాల్లో 50 గజాల నుంచి 200 గజాల లోపు స్థలాల్లో 5ప్లస్ 1 అంతస్థులు అక్రమంగా నిర్మాణాలు చేసి కనీసం పార్కింగ్ సదుపాయాలు లేకుండా బహుళ అంతస్థుల భవనాలను నిర్మిస్తున్నారని, అక్రమ భవన నిర్మాణదారుల నుంచి లక్షల్లో లంచాలను తీసుకుని టౌన్‌ప్లానింగ్ అధికారులు, కిందిస్థాయి సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారని, వీరిపై సమగ్రంగా విచారణ జరిపి అవినీతికి పాల్పడుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు,చైన్‌మెన్‌లపై చట్టబద్దంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఏసీబీ డీజీపికి వినతిపత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు.

మహిళల ఆర్థిక రాజకీయ స్వావలంభనతోనే దేశపురోగతి : డా. జి.చిన్నారెడ్డి

రవీంద్రభారతి, మార్చి 9 ప్రభాతవార్త : సమాజంలో మహిళలు అందరూ ఆర్థికం, రాజకీయం, సాంఘిక, విద్యా ఉపాధిరంగాల్లో స్వావలంభన సాధించిననాడే దేశ పురోగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు డా. జి.చిన్నారెడ్డి స్పష్టం చేశారు. నిర్వాహక సంస్థలు, మల్లికార్జునరావు, రాఘవలు మహిళలను కిరీటాలతో మహారాణులుగా ఇంత గొప్ప గౌరవంగా సత్కరించడం హర్షదాయకమని ఎంతగానో అభినందించారు. నేడు సత్కారం పొందిన మహిళలను చూసి సమాజంలో మిగతా మహిళలు ప్రేరణ, స్ఫూర్తినిపొంది ఇలాంటి పంథానే ఎంచుకొని పయనించాలని ఆకాంక్షించారు. వేణుగోపాలాచారి అధ్యక్షోపన్యాసంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మహిళల సర్వతోముఖాభివృద్ధికి ప్రథమ తాంబూలం అందిస్తున్న వివిధ సంక్షేమ, సేవా, అభ్యుదయ, విద్య, వైద్య, ఆరోగ్య, ఉద్యోగ స్వయం ఉపాధి పథకాలను సవివరపరిచారు. మహిళలను ఆర్థికంగా ఎదుగుతూనే ఆ కుటుంబాలు అన్నివిధాలా బాగుంటాయన్నారు. ప్రముఖ మెగాసిటీ నవకళావేదిక, మథర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కారించుకొని కేంద్ర మాజీమంత్రి డా. సముద్రాల వేణుగోపాలాచారి సభాధ్యక్షతన జరిగిన ఉమెన్స్ ఎక్సలెన్సీ అవార్డులు-

ఉమెన్స్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీతలతో చిన్నారెడ్డి, వేణుగోపాలాచారి, భాస్కర్‌నేతా, మల్లికార్జున్‌రావు, రాఘవ, ఈశ్వర్‌చారి తదితర అతిథులు

2026 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. జి.చిన్నారెడ్డి, ఆత్మీయ అతిథులు రాపోలు భాస్కర్‌నెతా, సిహెచ్.రఘురామారావు, కంజెర్ల ఈశ్వర్‌చారి, డా. ఉదయ్‌కిరణ్, సంస్థ వ్యస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జున్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు రాఘవ, సాయినాథ్, సాయికుమార్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి వివిధరంగాలలో విశేష సేవలందించి 25మంది ప్రముఖ మహిళామణులను ఘనంగా సత్కరించి ఉమెన్స్ ఎక్సలెన్సీ అవార్డులు-2026 ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. చివరి పురస్కార స్వీకర్తలు తమ స్పందన తెలిపారు. సభకుముందు సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

ప్రతి రోజూ మహిళా దినోత్సవమే : స్రవంతి జూలూరి

చిక్కడపల్లి మార్చి 9 ప్రభాతవార్త : మహిళా దినోత్సవము అని ప్రత్యేకించి వొక్క రోజు వేడుక కాదనీ ప్రతి రోజూ స్త్రీ గా పుట్టినందుకు గర్వ పడాలి అని ప్రముఖ సినీ నటి జమున కుమార్తె ప్రముఖ చిత్ర కారులు స్రవంతి జూలూరి అన్నారు. సోమవారం వంశీ ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో వంశీ జమున అంతర్జాతీయ మహిళా పురస్కార ప్రదానం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్రవంతి మాట్లాడుతూ తల్లి పిల్లలకి ప్రథమ గురువు అని వారే సంస్కారం తమ సంతానానికి సంస్కారం నేర్పాలి అన్నారు ఈ బాధ్యత ఒక శక్తి అని అందుకే స్త్రీ గా పుట్టినందుకు గర్వ పడాలి అని అన్నారు వంశీ రామరాజు తన తల్లి జమున కు అత్యంత ఆత్మీయుడు అని గుర్తు చేసుకున్నారు విశిష్ట మహిళ పురస్కారం అందుకున్న దూరదర్శన్ డైరెక్టర్ కామేశ్వరీ మాట్లాడుతూ స్త్రీలు సమాజంలో ఎంత ఉన్నత స్థానం లో ఉన్నా పిల్లలను ఉత్తమ పౌరులుగా సమాజానికి అందించాల్సిన బాధ్యత వారిదే అన్నారు. అమెరికాకు చెందిన ఎన్నారై మంజు భార్గవ మాట్లాడుతూ జమునవంశీ పేరిట పురస్కారం అందుకోవడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.

వివిధ రంగాలకు చెందిన మహిళలను సత్కరించిన దృశ్యం

ప్రముఖ గైనకాలాజిస్టి డాక్టర్ కావ్యప్రియ మాట్లాడుతూ ఉద్యోగం, ఇంటి పనులు, పిల్లల పెంపకం అంటూ మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఇంటి పనుల్లో భాగస్వామిని కూడా భాగం చేయాలని, వయస్సు రీత్యా వచ్చే శారీరక మార్పులను చూసి మానసికంగా కుంగిపోకూడదని హితవు పలికారు. వంశీ రామరాజు నిర్వాహణలో సాంస్కృతిక సేవా రంగం లో సంగీత రంగం లోసాహిత్య రంగంలో విశిష్ట మహిళ ల కి ముఫై ఐదు మంది కి పురస్కారాలు బహుకరించారు శైలజ సుంకరపల్లి సుధా మయి కార్యక్రమం పర్యవేక్షణ చేయగా తొలుత సరస్వతి కరవాది చేసిన జమున ఏక పాత్ర అభినయం ఆకట్టుకుంది.

నగర గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించండి : చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి

చిక్కడపల్లి మార్చి 9 (ప్రభాతవార్త) : హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను పరిష్కరించి, గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని సంస్థ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పొట్లూరి పద్మజ లు జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ ను కోరారు. సోమవారం కమిషనర్‌ను కలిసి వారు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. నూతన భవన నిర్మాణాలకు సంబంధించి ఇప్పటికే పూర్తయిన పనుల తాలూకు పెండింగ్ బిల్లులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. సంస్థకు జీహెచ్ఎంసీ నుంచి రావాల్సిన గ్రంథాలయ సెస్సును, పెండింగ్‌లో ఉన్న చెక్కులను వెంటనే విడుదల చేయాలని అభ్యర్థించారు. మిల్లెట్స్ క్యాంటీన్ ఏర్పాటు: గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, విద్యార్థుల సౌకర్యార్థం ఇందిరమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో 5 రూపాయల మిల్లెట్స్ క్యాంటీన్ ను గ్రంథాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అదే విధంగా ఇటీవల ప్రారంభించిన చాచా నెహ్రూ పార్క్ గ్రంథాలయాన్ని అధికారికంగా నగర గ్రంథాలయ సంస్థకు అప్పగించాలని కోరారు. నిర్మాణంలో ఉన్న భవనాల బిల్లులను వెంటనే చెల్లించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వాటిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ను కలిసిన నగర గ్రంథాలయ సంస్థ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పొట్లూరి పద్మజ

సానుకూలంగా స్పందించిన కమిషనర్

వినతిపత్రంపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సానుకూలంగా స్పందించారు. భవన నిర్మాణాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నగరంలో గ్రంథాలయాల అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. కమిషనర్ స్పందన పట్ల చైర్మన్ ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పద్మజ కృతజ్ఞతలు తెలిపారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని వినతి

సీజీఎం ప్రభుతో మన్నే గోవర్ధన్ రెడ్డి తదితరులు.

జూబ్లీహిల్స్, మార్చి 9, ప్రభాతవార్త:

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో వేసవికాలంలో తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు జలమండలి చీఫ్ జనరల్ మేనేజర్ ప్రభుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నీటి సరఫరా సమస్యలతో పాటు పలు స్థానిక సమస్యలపై కూడా చర్చించారు. వేసవి కాలంలో నిరంతర నీటి సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

హెచ్‌సిఎ ఎన్నికల్లో కార్యదర్శిగా జీవన్‌రెడ్డిని గెలిపించాలి : విహెచ్

సైఫాబాద్, మార్చి 9 ప్రభాతవార్త:

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వి.హనుమంతరావు

ఈ నెల 15వ తేదీన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)కు కార్యదర్శిగా పోటీ చేస్తున్న ప్రముఖ పారిశ్రామిక వేత జీవన్‌రెడ్డిని గెలిపించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ క్రిడల శాఖ మాజీ మంత్రి, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జీవన్ రెడ్డిని గెలిపిస్తే రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేస్తానని ఈ మేరకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. సోమవారం ఫతే మైదాన్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిడలను అభివృద్ధి చేస్తానని ముందుకు వచ్చిన వ్యక్తిని గెలిపించడం మన బాధ్యతని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని యువతకు క్రికెట్ ప్రోత్సహం అందిస్తామన్నారని, క్రికెట్‌పై గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా అభిమానం, ఆసక్తి పెరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గోకరాజు రంగరాజు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా అభి వృద్ధి పనులు చేపడతానని, అలాగే తెలంగాణ లోని ప్రతి జిల్లాలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తానని కూడా జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారని వి. హను మంతురావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 15వ తేదీన జరిగే ఎన్నికల్లో 217 క్లబ్‌ల ప్రెసిడెంట్లు, సెక్రట రీలు జీవన్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో హెసిఎ సభ్యుడు శేషనారాయణ, ఆవి ఆవినాష్ పాల్గొన్నారు.

జలమండలి ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి: మహేష్‌కుమార్‌గౌడ్

సైఫాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జలమండలి ఉద్యోగ, కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారించాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు, జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజీరెడ్డి, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేష్‌కుమార్‌గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మహేష్‌కుమార్‌గౌడ్‌ను వారు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే జలమండలి గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, వాటర్ బోర్డు విస్తరణ నేపథ్యంలో ఏర్పడుతున్న పరిపాలన, ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని కోరారు. మహానగరంలో వాటర్ బోర్డు పరిధి 300 సెక్షన్లకు పెరిగిందని ఈ పరిస్థితుల్లో ఉద్యోగుల బదిలీ విషయంలో అనవసరంగా ఆందోళనలు పెరిగాయని, వాటిని పరిష్కారించాలని కోరారు. ఈ సందర్బంగా మహేష్‌కుమార్ గౌడ్ జలమండలి ఎండితో ఫోన్ ద్వారా మాట్లాడి ఉద్యోగులకు అన్ని విషయాల్లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలను అవసరమైతే సిఎం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమంలి నాయకులు కె.రాజీరెడ్డి, అల్లి శ్రీనివాస్‌కుమార్, రాఘవేంద్రరాజ్, శంకర్‌ప్రకాష్, తిరుపతి, రాజు, ఎ.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతి పత్రాన్ని అందజేసిన రాజీరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు

పరిసరాల పరిశుభ్రతను ప్రజలు బాధ్యతగా గుర్తించాలి : జెడ్సీ శ్రీనివాస్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట, మార్చి 9, ప్రభాతవార్త : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 4వ రోజైన సోమవారం ప్రభుత్వ సంస్థల కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించినట్లు జీహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జోన్ పరిధిలోని బస్తీ దవాఖానాలు, కమ్యూనిటీ హాల్స్, మున్సిపల్ కాంప్లెక్స్‌లు, ఇతర ప్రభుత్వ భవనాల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేకంగా చేపట్టిన పరిశుభ్రత డ్రైవ్‌ను జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జెడ్సీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు ఎల్లపుడు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. జోన్ పరిధిలోని సంతోష్ నగర్‌లో-5, యాకూత్‌పురాలో-8, మలక్‌పేట్-6, చార్మినార్‌లో-3, ముసారాంబాగ్ సర్కిల్‌ల్లో-5 కలిపి మొత్తం 27 ప్రాంతాల్లో బస్తీ దవాఖానాలు, కమ్యూనిటీ హాల్స్, మున్సిపల్ కాంప్లెక్స్‌లు, ఇతర ప్రభుత్వ భవనాల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్లీన్లినెస్ డ్రైవ్ చేపట్టామన్నారు. పారిశుధ్య సిబ్బంది ప్రభుత్వ కార్యాలయాల భవనాల పరిసరాల్లో పేరుకుపోయిన 29 టన్నుల చెత్త చేదారాన్ని తొలగించడం జరిగిందన్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రజలు కూడా పరిశుభ్రత పట్ల బాధ్యతగా వ్యవహరించి తమ పరిసరాలను నిత్యం శుభ్రంగా ఉంచాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన మూడు నెలల ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో యాకుత్‌పురా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్‌రావు, ప్రజా ఆరోగ్యశాఖ డబీర్‌పురా న్యూట్రిషన్ క్లస్టర్ ఎస్‌పిహెచ్‌ఓ డాక్టర్ అంజిలా ఆల్ ఫ్రైడ్, రెయిన్‌బజార్ బస్తీ దవాఖాన వైద్యాధికారిణి డాక్టర్ పర్వనాజ్, శానిటేషన్ డిఈ రంజిత్‌రెడ్డి, పలు విభాగాల అధికారులు, పారిశుధ్య సిబ్బంది, పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాలో పారిశుభ్రత, పారిశుధ్యం గురించి అధికారులతో చర్చిస్తున్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

ఏప్రిల్ 28న 'రైతుల మహాగర్జన సమరభేరీ'

సమావేశంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పోలాడి రామారావు

సైఫాబాద్, మార్చి 9 ప్రభాతవార్త:

అన్నదాతలను అదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు, ఓసి జెఎసి చైర్మన్ పోలాడి రామారావు ఆరోపించారు. ఇందుకు నిరసనగా ఏప్రిల్ 28న కరీంనగర్‌లో 'రైతుల మహాగర్జన సమరభేరీ' సభను వేలాది మందితో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. యాసింగి పంటకాలం పూర్తి అవుతున్నప్పటికి రైతులకు పంట సహాయం కింద రైతు భరోసా ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. రైతులకు రైతు భరోసా వేస్తే తాగి తూలుతునా్నరని సిఎం రేవంత్‌రెడ్డి వ్యంగ్యంగా మాట్లాడటం దారుణమని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా సిఎం రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో వేలాది మంది రైతులతో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఓసి జెఎసి నాయకుడు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత, పారిశుధ్యంపై నిరంతర పర్యవేక్షణ

- రాజేంద్రనగర్ జెడ్సీ మంద మకరంద్

బార్కాస్ ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న జెడ్సీ మంద మకరంద్

చాంద్రాయణగుట్ట, మార్చి 9, ప్రభాతవార్త : ప్రభుత్వ కార్యాలయాలలో పరిసరాల పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని జీహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మంద మకరంద్ అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన పట్టణ ప్రణాళికలో భాగంగా సోమవారం చాంద్రాయణగుట్ట సర్కిల్లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించారు. బార్కాస్ ప్రభుత్వ ఆసుపత్రి, పండ్ల మార్కెట్ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వాహణ, పరిశుభ్రతపై అధికారులు, స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా జెడ్సీ మంద మకరంద్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటోలలో చెత్త తరలింపు, రోడ్ల శుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎస్‌డబ్ల్యూఎం, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ తదితర విభాగాల ఈఈలు, డీఈలతో కలిసి ఇంజనీరింగ్ శాఖలోని ఎస్ఎన్‌డీపి, ఎస్ఆర్డిపి, హెచ్సిటి పనుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులను రోడ్డు విస్తరణ పనులపై ఆరా తీశారు. బార్కాస్ వార్డులోని యూపీహెచ్సీని పర్యవేక్షించి అక్కడి పరిశుభ్రత గురించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భవనాల, బస్తీ దవాఖానాలు, కమ్యూనిటీ హాల్స్‌లలో పారిశుధ్యం, పరిశుభ్రతపై సూచనలు చేశారు. జెడ్సీ వెంట సర్కిల్ డీసీ సురేందర్, ఎస్ఈ నరేందర్ గౌడ్, డీఈఈలు ప్రశాంత్, బాను ప్రతాప్, ఎఇ ఫైజల్, ఎఇఇ శ్రీహర్ష్ పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన ఐఎన్‌టియుసి నేతలు

హైదరాబాద్, మార్చి 9,ప్రభాతవార్త:

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలపై ఐఎన్‌టి యుసి నేతలు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర మంత్రి సీతక్కని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంత్రి ఛాంబర్‌లో ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు. 1999 సంవత్సరాల నుండి ఆర్డబ్ల్యూఎస్‌లో 2000 మంది 2018 నుండి మిషన్ భగీరథ స్కీమ్‌లో 14000 వేలమంది పనిచేయుచున్నామని వారిని ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయబోయే ఔట్సోర్సింగ్ కార్పొరేషన్‌లో ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ సలహాదారులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు తలారి రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, అనుబోతు బాలకృష్ణ, నూకల శ్రీను, నవీన్, సతీష్, విష్ణు, సర్వోత్తమ్, నరేష్, ఖాజా పీర్, ఉమాపతి, సాయిబాబా, పల్లా మసూద్ రెడ్డి, చావల మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి

మణికొండ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వాలంటీర్లకు తన సొంత డబ్బులతో జీతాలు అందజేస్తున్న కాంగ్రెస్ నేత రామకృష్ణారెడ్డి.

నార్సింగి, మార్చి 9 ప్రభాతవార్త : విద్యార్థులు ఇష్టంగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరలను అధిరోహించాలని మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మణికొండ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్లకు రామకృష్ణారెడ్డి తన సొంత డబ్బులతో జీతాలను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన చేసేందుకు ప్రభుత్వం తనవంతు బాధ్యతను నెరవేరస్తుందని, స్వచ్చంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి సహకారం అందజేస్తే కార్పోరేట్ స్థాయి విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు సిద్దంగా ఉన్నారన్నారు. పలు సబ్జెక్టులు చెప్పేందుకు సరైన ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యా వాలంటీర్లను నియమించుకొని తరగతులు చెప్పిస్తున్నారని, ఆ విద్యా వాలంటీర్లకు నా సొంత డబ్బులు నెల నెలా జీతంగా ఇస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదల బిడ్డలే చదువుతున్నారని,అలాంటి వారి విద్యాభివృద్ధికి సహకరించే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మట్టిలో మాణిక్యాలు లభించనట్లే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులే సమాజ అభ్యున్నతికి పాటుపడే భావి పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యతోనే సమాజం వికాసం పొందుతున్న ఉద్దేశంతో నే ఈ సహకారం చేస్తున్నట్లు రామకృష్ణారెడ్డి వివరించారు.

మల్లన్న గుట్ట దేవాలయ భూములు కాపాడాలి

కిస్మత్‌పూర్‌లోని మల్లన్నగుట్ట దేవాలయ భూములను కాపాడాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న యాదవులు.

నార్సింగి, మార్చి 9 ప్రభాతవార్త : గండిపేట మండలం కిస్మత్‌పూర్ మల్లన్న గుట్ట దేవాలయ భూములను కాపాడాలని కోరుతూ సోమవారం దర్గా కలిస్కాన్ ప్రాంతానికి చెందిన యాదవ సోదరులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రంను అందజేశారు. శతాబ్దాల కాలంగా ఉన్న ఆలయ భూములను కాపాడి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని యాదవులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, దేవాలయ భూములు, చెరువులు, కుంటల భూములను కాపాడేందుకు నావంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ భూమి చుట్టూ హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేసేలా చూస్తానని యాదవులకు ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఎమ్మెల్యే స్పందన పట్ల యాదవులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, శ్రీగణేష్

జూబ్లీహిల్స్, మార్చి 9, ప్రభాతవార్త:

రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేం నరేందర్ రెడ్డిని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి దీర్ఘకాలంగా సేవలందించిన వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడం పార్టీకి గర్వకారణమని అన్నారు. రాజ్యసభలో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

న్యాయవాదుల సంఘాల ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం

రంగారెడ్డి జిల్లా న్యాయవాద సంఘం ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేస్తున్న వడియారం రవికుమార్

ముషీరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త: ఈనెల 26వ తేదీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే న్యాయవాదుల సంఘాల ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా న్యాయవాద సంఘానికి న్యాయవాది వడియం రవికుమార్ ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్ దాఖలు చేశారు. న్యాయవాద మిత్రులతో కలసి ఎన్నికల అధికారులైన వి.లక్ష్మణ్, వై.కొండల్‌రెడ్డిలకు ఆయన నామినేషన్ పత్రాలు అందచేశారు.కార్యక్రమంలో న్యాయవాద జేఏసీ నాయకులు పులి గారి గోవర్ధన్‌రెడ్డి, మాజీ జి.పి. జి.రాజేశ్వరరావు, మాజీ పి.పి. జి.గంగారెడ్డి, ఫుడ్ కమీషన్ సభ్యులు కే.గోవర్ధన్‌రెడ్డి, బీసీ కమీషన్ మాజీ సభ్యులు సి.హెచ్.ఉపేందర్, వి.టి.ప్రసాద్ పాల్గొన్నారు.

ఉగాది పర్వదినాన దేవాలయ కళ్యాణమండపం ప్రారంభం

దోమలగూడ హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న అధికారులు

ముషీరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త: దోమలగూడ లోని హనుమాన్ దేవాలయంలో భక్తుల సహాయ సహకారాలతో నూతనంగా నిర్మించుకున్న కళ్యాణ మండపంను ఈనెల 19వ తేదీ ఉగాది పండుగ రోజు ప్రారంభించనున్నట్లు ఆలయ చైర్మన్ కే.ఆర్.కే. ప్రసాద్ వెల్లడించారు. సోమవారం హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన హనుమాన్ దేవాలయంలో పండుగలన్నీ ఘనంగా నిర్వహిస్తామని, అందులో భాగంగా ఎంతో విశేషంగా జరగబోయే శ్రీరామ నవమి పండుగ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆరునెలలకు హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపు చేయగా మొత్తం లక్షా 27వేల 958 రూపాయలు వచ్చిందని పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ, ఆలయ ఈవో దేవనాథంల సమక్షంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా కార్యదర్శి సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు జే.పరమేశ్వర్, ఆర్.రాము, వై.కృష్ణ, ఆర్.వెంకట్‌రెడ్డి, శివకుమార్‌యాదవ్, మంజులారాణి, జే.మహేందర్ మరియు ఆలయ భక్తులు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

గంగయ్య బస్తీలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు చర్యలు : ఎమ్మెల్యే



7వ వార్డు గంగయ్య బస్తీలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, తహశీల్దార్ బిక్షపతి తదితరులు

కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం 7వ వార్డులోని గంగయ్య బస్తీలో నివాసం ఉంటున్న అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేసి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. 35 యేండ్ల క్రితం ఏర్పాటు చేసుకున్న గుడారాలు శిథిలావస్థకు చేరాయని, ప్రమాదకరంగా ఉన్న తమ ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే అయన స్పందించి తిరుమలగిరి తహశీల్దార్ బిక్షపతిని వెంట బెట్టుకొని సోమవారం బస్తీలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గంగయ్య బస్తీలో ఉన్న ఇండ్లను తొలగించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ త్వరలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చేందుకు భూమి పూజకూడా చేపడుతామని హామీ ఇవ్వడంతో స్థానిక లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగినేని సరిత, మురళీ ముదిరాజ్, జూలియస్ పాల్గొన్నారు.

మండుతున్న ఎండల్లో చలివేంద్రాలు ఎక్క?

ఖైరతాబాద్, మార్చి 9 (ప్రభాతవార్త): రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, పాదచారులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని పలు కూడళ్లలో, చౌరస్తాల్లో చలివేంద్రాలు కనిపించకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని ప్రజలు అంటున్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సేవా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు ముందుకు వచ్చి అవసరమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇలా చేయడం ద్వారా ప్రయాణికులకు, పాదచారులకు కొంత ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు.

ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్

నిజాంపేట్, మార్చి 9, ప్రభాతవార్త

ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. నిజాంపేట్ గ్రామంలో ప్రభుత్వ భూములు, మేడ్చల్ పెద్ద చెరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ గ్రామంలోని సర్వే నంబర్లు 233/22, 23, 24, 25, 26, 27 పరిధిలో దాదాపు 13 ఎకరాల లావణ్య పట్టా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉండటాన్ని కొంతమంది అక్రమంగా వినియోగిస్తూ చిన్నచిన్న షాపులు నిర్మించడంతో పాటు ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్లు చేసి అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. సుమారు రూ.200 కోట్ల విలువైన ఈ భూమిని అధికార పార్టీ నేతల సహకారంతో ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ భూమిని తక్షణమే ఫెన్సింగ్ వేసి రక్షించాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా మినీ స్టేడియంగా అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే నిజాంపేట్‌లోని సర్వే నంబర్ 109, శ్రీనివాస్ నగర్ కాలనీలో దాదాపు 7.30 ఎకరాల ప్రభుత్వ ఖాళీ భూమిని 2003లో తప్పుడు రాజకీయ సఫర్ కోటా కింద ఎన్‌ఓసీ పొందినట్లు చూపించి కొంతమంది అక్రమంగా కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మేడ్చల్ గ్రామంలోని పెద్ద చెరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కూడా ఆకుల సతీష్ ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నంబర్లు 879, 881 పరిధిలో బఫర్ జోన్‌లో విల్లాలు, కాంపౌండ్ వాల్, షెడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నిర్మాణాలు ఓ సంస్థ ద్వారా చేపడుతున్నట్లు ఆరోపించారు. 2022లో ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్ మార్పు అనుమతులు ఇచ్చారని, అలాగే హెచ్‌ఎండిఏ నుంచి మాన్యువల్ అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపించారు. నవంబర్‌లో జరిగిన జాయింట్ సర్వే రిపోర్ట్‌లో ఈ విషయాలు స్పష్టంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. వెంటనే జిల్లా ఎడి సర్వే అధికారి ఆధ్వర్యంలో మళ్లీ జాయింట్ సర్వే నిర్వహించి తక్షణమే నిర్మాణ పనులను నిలిపివేయాలని, బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని, ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్ మార్పుపై విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, ఎల్ల స్వామి, పాండు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు విద్యాపరంగా అభివృద్ధి చెందాలి

మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న సిఐ జానకి తదితరులు

అడ్డగుట్ట,మార్చి 9 ప్రభాతవార్త: మహిళలు వంటింటికే పరిమితం కాకుండా విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని కమాండ్ కంట్రోల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జానకి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈస్ట్ మారేడ్‌పల్లి పార్కులో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలపై ఎలాంటి దాడులు జరిగిన భయాందోళన చెందకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. పురుషులకంటే దీటుగా మహిళలు అన్నిరంగాల్లో ప్రతిభకనబర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిజ క్రిష్ణన్, కాలనీ అధ్యక్షులు సాయి ప్రసాద్,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వడ్డేపల్లిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



వడ్డేపల్లి రాజేశ్వరరావుని హౌస్ అరెస్ట్ చేసిన దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 9, ప్రభాతవార్త

కూకట్‌పల్లి డివిజన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని సోమవారం పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటారనే అనుమానంతో పోలీసులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ చర్యను ఖండిస్తూ ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని ఈ సందర్భంగా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కారు డ్రైవింగ్ చేసిన వృద్ధుడికి గుండెపోటు

ప్రాణాలు రక్షించిన ట్రాఫిక్ పోలీసులు

కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త: 71 సంవత్సరాల వృద్ధుడు కారు డ్రైవింగ్ చేస్తూ వెళ్తుండగా గుండెపోటు రావడంతో ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమై సి.పి.ఆర్.చేసి ప్రాణాలు రక్షించిన సంఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గోపాల పురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ ప్రాంతానికి చెందిన అబ్రహం 71 అనే వ్యక్తి సోమవారం తన భార్యను పికప్ చేసుకునేందుకు బేగంపేట రైల్వే స్టేషన్‌కు తనక కారునుడ్రైవింగ్ చేసుకుంటే సంగీత్ చౌరస్తా మీదుగా వెళ్తున్నాడు. అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో తన కారును డివైడర్‌కు ఢీ కొట్టాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న గోపాలపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఏఎస్ఐ రాంబాబులు ఘటనా స్థలానికి చేరుకొని సిపిఆర్ చేసి వృద్ధుడిని సమీపంలో ఉన్న మెడికవర్ ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలు కాపాడారు. అతని పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

గాజులరామారం సమస్యలు పరిష్కరించండి : సంజీవరెడ్డి

కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పర్మర్ పింకేష్ కుమార్‌కు గాజులరామారం డివిజన్ చంద్రగిరినగర్ సమస్యలపై వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

కుత్బుల్లాపూర్, మార్చి 9 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో పనులు వేగవంతం చేసేందుకు తక్షణం చొరవ చూపాలని గాజురామారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పర్వేశ్‌కుమార్‌కు డివిజన్ పరిధిలోని చంద్రగిరినగర్, పెంటయ్య బస్తీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తాము గతకొన్ని నెలలుగా విజ్ఞప్తి చేస్తున్నామని వివరించారు. స్థానికంగా నిరుపేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారని సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణం స్థానికంగా మౌళిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ సిద్దనోళ్ల సంజీవరెడ్డి జోనల్ కమిషనర్ పర్మర్ పింకేష్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన జోనల్ కమిషనర్ పర్మర్ పింకేష్ కుమార్‌వివిధ విభాగాల అధికారులకు ఫోన్‌చేసి స్థానిక ప్రజల విజ్ఞప్తుల మేరకు సమస్యల పరిష్కారానికి తక్షణం చొరవ తీసుకుని పరిష్కరించారని ఆదేశించారు.

రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న నేతలు

సికింద్రాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: చిలకలగూడలోని మహమ్మద్‌గూడలో రంజాన్ మాసం పురస్కరించుకొని ఆరేశీను ముస్లింలకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో హాజరై ముస్లింలు ఉపవాస దీక్షలను విరమించారు. ఈ సందర్భంగా ఆరేశ్రీను మాట్లాడుతూ సికింద్రాబాద్‌లోని ప్రజలు మతాలకు అతీతంగా ఉంటారని, ఎలాంటి పండగలు వచ్చినా కలిసికట్టుగా జరుపుకుంటారని తెలిపారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైందని, ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలుక్రాంతిగిరి, మహమ్మద్ నిషార్, యూనిష్, ఆశిఫ్, వినోద్, రూపేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేస్తే చట్టరీత్యా చర్యలు : చింతల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య

సంక్షేమసంఘ ప్రతినిధులతో చెత్తసేకరణపై చర్చిస్తున్న చింతల్ సర్కిల్ డిప్యూటీకమిషనర్ లావణ్య, భగత్‌సింగ్‌నగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు పచ్చిమట్ల నరేందర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి సుంకరి ప్రతాప్‌రెడ్డి.

కుత్బుల్లాపూర్, మార్చి10 ప్రభాతవార్త

ఇళ్లలోనుండి చెత్తతెచ్చి కాలువలు, రోడ్లపై విచ్చలవిడిగా వేసేవారికి జైలుశిక్ష తప్పదని చింతల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య హెచ్చరించారు. సోమవారం భగత్‌సింగ్‌నగర్‌లో సంక్షేమ సంఘ ప్రతినిధులు అధ్యక్షులు పచ్చిమట్ల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చెత్తసేకరణ విషయంపై జరిగిన సమావేశంలో ఆమె పలు సలహాలు, సూచనలు అందజేశారు. స్థానికులు చెత్త బహిరంగ ప్రదేశాలలో,రోడ్లు, కాలువలలో వేస్తే సిసి కెమెరాల ద్వారాగుర్తించి కఠినచర్యలు చేపడతామని హెచ్చరించారు. చెత్తను చెత్తబండిలోనే వేసేవిధంగా తాము బాధ్యత వహిస్తూ చుట్టుపక్కలవారు కూడా ఆదేవిధంగా ప్రజలు చొరవ చూపాలని విజ్ఞప్తిచేశారు. ఇంటి యజమానులు ఎలాంటి పార్కింగ్ లేకుండా బైకులు,కార్లు రోడ్లపై అడ్డంగా పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగించరాదని సూచించారు. స్థానికులకు, చుట్టుపక్కలవారికి ఇబ్బంది కలిగిస్తే వెంటనే ఫోటోలు తీసి తమకు వాట్సప్‌ద్వారా పంపితే వారిపై చర్యలు తీసుకుని విద్యుత్ నిలివేసి కఠినంగా వ్యవహరిస్తామని చింతల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య హెచ్చరించారు. సమావేశంలో భగత్‌సింగ్‌నగర్ సంక్షేమసంఘ అధ్యక్షులు పచ్చిమట్ల నరేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సుంకరి ప్రతాప్‌రెడ్డి, బస్తీ ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

నిజాంపేట్, మార్చి 9, ప్రభాతవార్త

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పిఆర్టియుటిఎస్) బాచుపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు బాచుపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఆయా పాఠశాలను సందర్శించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్టియుటిఎస్ మండల శాఖ అధ్యక్షులు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్మగల్ల నరసింహులు మాలి ప్రమోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర చాలా గొప్పదని స్త్రీ లేకపోతే జననం లేదని స్త్రీల గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నయ్య, మండల శాఖ మహిళా ఉపాధ్యక్షులు సుమతి, అసోసియేట్ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు, కార్యదర్శి శివప్రసాద్, ఉపాధ్యాయులు శాంతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొంపల్లి సర్కిల్ 56లో ప్రజావాణి ..8 వినతులు స్వీకరణ



వినతులు స్వీకరిస్తున్న డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి

కొంపల్లి, మార్చి 9, ప్రభాతవార్త

సిఎంసీ కొంపల్లి సర్కిల్ 56 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 8 వినతి పత్రాలు అందజేయబడ్డాయి. వినతులలో ప్రధానంగా పాండు బస్తీ ప్రాంతంలో డ్రైనేజ్, రోడ్ల పరిస్థితులు, బస్ సౌకర్యాలు, ఓపెన్ నాలాపై కల్వర్ట్ నిర్మాణం, నాలా మరమ్మత్తుల సమస్యలు ఉన్నాయి. అలాగే, జై శ్రీరామ్ నగర్‌లో మట్టి కుప్పలు, నిర్మాణ వ్యర్థాల తొలగింపు, గవర్నమెంట్ బోర్వెల్స్ డమ్మీ లాక్స్ తొలగింపు, స్పెషల్ ఓటర్ రిజిస్ట్రేషన్ క్యాంప్ ఏర్పాటు విషయాలపై వినతులు రావడం గమనార్హం. దూలపల్లి ఏరియాలోని స్టీల్ సిటీలో ఇల్లీగల్ షెడ్ల నిర్మాణం, న్యూ స్టీల్ సిటీలో ప్లాట్ నంబర్ 56, సర్వే నంబర్లు 157, 161లో షెడ్ల నిర్మాణాల సమస్య లు కూడా వినతులలో ఉన్నాయి. డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంబంధిత శాఖలకు ఈ వినతులను పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని, నిర్ణీత కాలంలో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతారని హామీ ఇచ్చారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో పలు పార్కులు

ఖైరతాబాద్, మార్చి 9 (ప్రభాతవార్త): ఖైరతాబాద్ ప్రాంతంలోని పలు పార్కులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లైబ్రరీ సమీపంలోని పార్కు, హుస్సేన్ సాగర్ సమీపంలోని లేక్వ్యూ పార్కు, మారుతి నగర్‌కు ఎదురుగా ఉన్న పార్కు, ఆనంద్ నగర్ కాలనీ పార్కు తదితర పార్కులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. పార్కులలో సరైన సంరక్షణ లేకపోవడం వల్ల అవి బీడు భూముల్లా మారుతున్నాయని, ప్రజలు విశ్రాంతి తీసుకునేలా అవసరమైన సదుపాయాలు కూడా లేకపోవడంతో పార్కులు ఉపయోగకరంగా లేకపోతున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL JUDICIAL MAGISTATE OF FIRST CLASS AT: MEDCHAL OS.NO. 53OF 2026

Between:
Kattoju Sharath kumar and others ... **Plaintiffs**
AND
The Tahsildar Bachupally Mandal and others ...**Defendants**

To
All Concerned,
Whereas the plaintiffs here-in above have filed the above Suit for Declaration of legal status to declare them as legal heirs of Late Kattoju Somaiah who died on 27.11.2019, Anyone having any objection has to appear either in person or through pleader with defense if any on 23.03.2026 at 10:30 am on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- (P. SHARATH YADAV)
Advocate
Plot NO 42, Flat no 101, CSR estate, Huda complex, Kothapet, Telangana state
Mob:6300966280

ఘనంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం



శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 9, ప్రభాతవార్త

కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని సప్తగిరి కాలనీలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతర సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నాయినేని శ్రీనివాసరావు (తులసి) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మర్యాద అశోక్, సంతోష్ యాదవ్, రాజులు, చైతన్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ బర్త్‌డే

బాబు పేరు : వివేక్ కుమార్
తల్లిదండ్రులు : రాజేష్, రేణుక

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

నిట్ నెం.14/EE-II/Cir-43/SBZ/GHMC/2025-26, తేదీ: 09.03.2026

పనిపేరు : 1. కొత్త ఆటోమేటిక్ వీధి దీపాల కంట్రోల్ సిస్టమ్‌లు మరియు కొత్త LED ఫిక్చర్ల యొక్క ఫిక్సింగ్ మరియు సరఫరా, రవాణా. 2. 1x16, 1x16+25 మరియు 3x16+25 చ.మిమీ మల్టీ స్ట్రాండ్ AB కేబుల్ యొక్క సరఫరా & అందవేత కొరకు వీధి దీపాల నిర్వహణ. 3. వివిధ LED లైట్ వాటేజ్‌లకు ఫెయిల్యూర్ డ్రైవర్స్ యొక్క రిప్లేస్‌మెంట్ మరియు సరఫరా, రవాణా. 4. ఆటోమేటిక్ వీధి దీపాల కంట్రోలర్స్, కాంటాక్టర్లు, MCBలు మరియు కాయిన్ బ్యాటరీల సరఫరా మరియు ఫిక్సింగ్. అంచనా మొత్తం (లక్షలలో): 60.00. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 10.03.2026 మ.2.00గం. వద్ద నుండి 16.03.2026 మ.2.00గం. వరకు. అధికారి పేరు మరియు చిరునామా, సెల్ నం.: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-43, తార్నాక, GHMC, సికిందరాబాద్ జోన్, సెల్ నం: 9704405076. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-43, తార్నాక, సికిందరాబాద్ జోన్, GHMC.
DIPR.NO. 16695-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 09.03.2026

సికింద్రాబాద్ వైఎంసిఎలో మహిళా దినోత్సవ వేడుకలు



సికింద్రాబాద్ వైఎంసీఏలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో హై కోర్టు న్యాయవాది గ్లోరి ఆనందను సత్కరిస్తున్న మహిళలు

కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్ వైఎంసీఏలో గ్లోబల్ గ్లోరిస్ మినిస్ట్రీస్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు హై కోర్టు న్యాయవాది రెవరెండ్ డాక్టర్ దాసరి గ్లోరి ఆనంద ముఖ్య అతిథిగా హాజరై మహిళల హక్కులను వివరించారు. మహిళలు అన్నిరంగాల్లో అభి వృద్ధి చెందాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఉమెన్ రైట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగం గ్లోరెన్స్‌మంజూల ప్రతిని ధులు సూర్య కళారెడ్డి, ఏ.సునీత, జి.భూ దేవి,శ్రీదేవి,జయశీల, షారోన్ పుష్ప, నాగమ్మ, వసంత, ఆశా,జలసలేం మత్తయ తదితరులు పాల్గొనారు.

జనతానగర్‌లో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 9, ప్రభాతవార్త

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట జనతా నగర్ లో కాంగ్రెస్ నాయకుడు సలీం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇఫ్తా ర్ విందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ ముస్లిం సోదరులు తమ పండుగలను మత సామరస్యంతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, సత్యం శ్రీరంగం, శేరి సతీష్ రెడ్డి, తూము వేణు, సంజీవరావు, గంధం రాజు, తూము మనోజ్ కుమార్, ప్రవీణ్, కృష్ణ రాజ్‌పుత్, సాయిబాబా చౌదరి, పొదుగు అప్పారావు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE AT HYDERABAD.
ABR.CF.NO HD. 256 OF 2025.

Between:-
M/S Margadarsi Chit Fund Private Limited, Hyderabad Branch, Rep By Its Foreman/Branch Manager ...**Petitioner/Disputant**
And
Mrs.Chittoor Radhika & Others ...**Respondents/Opponents.**

1. Mrs. Chittoor Radhika W/o Gudla Jeevan Kumar, D/o Chittoor Laxmi Narayana Singh, Dob:14/06/1983, W/as:PET, Emp Code:1806975, Zilla Parishad High School, Nizampet (Village And Mandal) Medak District-502102, R/o H.No. 1-9-12/4/0/B/A/2, Vasavi Nagar, Near By RDO Office, Azampura Medak-502110.
2. Mrs. Venganti Vijaya Laxmi W/o Arigela Raghu, D/o Venganti Gangaram, Dob: 18/06/1979, W/as: School Assistant (Bio-Science) Emp. Code: 1824970, Zilla Parishad High School, Konapur (Village) Sadashivpet (Mandal) Sangareddy District-502295. R/o Flat No.108, Sri Vigneshwara Residency, Ramraju Nagar, Suchitra Circle, Nr By Seven Hills Liquor Shop, Jeedimetla, Quthubullapur, Medchal-Malkajgiri Dist-500055.
3.Mrs. Jajala Uma Devi W/o Aila Suresh Babu, D/o Jajala Anjaiah, Dob:28/12/1978, W/as:School Assistant-English, Emp.Code: 1806931, Zilla Parishad High School, Kallakal (Village) Manoharabad (Mandal) Medak District-502334. R/o H.No.9-1-125/A, Kanchan Bazar, Siddipet, Siddipet District-502103.
4. Mr. Gudla Jeevan Kumar S/o Gudla Veera Bhadraiah, Dob: 04/03/1982, Occ: Prop, M/s Sree Sohan Sai Dairy Farms, # 3-3-35 & 3-3-36, Shop # F-11, Omar Building The Mall, 1st Floor, Kachiguda Station Road Kachiguda Hyderabad-500027. R/o H.No.1-9-12/4/0/B/A/2, Vasavi Nagar, Near by RDO, Office Azampura, Medak-502110.
5.Mrs. Meenakshi Chowhan W/o Late Raj Kumar Singh Chowhan, D/o Venkat Narasaiah, Dob:02/10/1968, Occ:Prop, M/s Manchester Mens Wear, H.No.3-3-36, Shop# G-12 & 13, Omer Building, Ground Floor, Kachiguda Station Road, Kachiguda, Hyderabad-500027. R/o H.No.3-6-642, Flat No.101, A KS Residency, Street.No.9, Himayathnagar, Hyderabad-500029.
6. Mr. Raj Kapoor S/o Jaya Singh, Dob:27/12/1968, Occ: Prop, M/s RK Grocerie Traders, H.No.3-3-36, Shop No F-12, 1st Floor, Omer Building, Kachiguda Station Road, Kachiguda, Hyderabad-500027, R/o H.No.3-6-642, Flat No. 101, AKS Residency, Street No.9, Himayathnagar, Hyderabad-500029.
7. Mr. Thakur Pavan Kumar S/o Thakur Raj Kumar, Dob:29/04/1987, W/as:Manager, Emp. Code: 5293, Granules India Limited, PFI Production Dept, Plot No 160/A & 161/E, Gagilapur Village, Dundigal Gandi Maisamma (Mandal) Medchal Malkajgiri Dist-500043. R/o H.No. 155, Symphony Park Homes, Near Rainbow School, Beeramguda, Patancheru (Mandal) Sanga Reddy District-502319.
8.Mrs. Thakur Tulasi W/o Thakur Pavan Kumar, Dob:23/11/1988, Occ:Joint Property Holder, R/o H.No 155, Symphony Park Homes, Near Rainbow School, Beeramguda, Patancheru (Mandal) Sanga Reddy District.

Please take notice that the above Dispute is filed against you for Recovery of Rs. 3,61,368/- (Three Lakhs Sixty One Thousand Three Hundred Sixty Eight Only) and the same is posted to 24/03/2026 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE at Hyderabad at 11:00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

// By Order Of The Deputy Registrar Of Chits/Arbitrator //
FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE AT HYDERABAD.
ABR.CF.NO H D. 257 OF 2025.

Between:-
M/S Margadarsi Chit Fund Private Limited, Hyderabad Branch, Rep By Its Foreman/Branch Manager. ...**Petitioner/Disputant**
And
Mr. Janganola Praveen Goud & Others ...**Respondents/Opponents.**

1. Mr. Janganola Praveen Goud S/o Janganola Venkatesh Goud, Dob:12/04/1987, Occ: Travel Business, R/o Plot. No. 76 To 78, Flat.No 106, Krushi Residency, Father Bala Nagar, Old Alwal, Sec-bad-500010.
2. Mrs. Janganolla Swathi W/o Gajjala Venkatesh Goud, D/o Venkatesh Goud, Dob: 20/12/1988, Occ: Prop, M/s Swathi Saree Centre, R/o H.No.6-51/21, Sreenivasa Colony, Mettugadda Mahaboobnagar-509001
3.Mr. Malipatel Chenna Keshavulu S/o Malipatel Janardhan Goud, Dob:03/07/1981, W/as:Senior Assistant, Emp.Code:1706507, Government Degree College, Atmakur, Wanaparthy Dist-509131. R/o Plot. No.7 & 8, Shanti Nagar Colony Marlu, Mahaboob Nagar-509001.
4. Mr. Sathuri Bala Krishna Goud S/o Sathuri Raman Goud, Dob:08/05/1985, Occ:Prop, M/s Sri Laxmi Venkateshwara, Internet & Computer Spares, Telangana Chowrastha, Mahaboobnagar-509001.
5.Mr. Arpali Ravi S/o Arpali Bassetty, Dob: 15/06/1968, Occ:Prop, M/s Raj Garments, # 9, C-Block, WAQF Complex, Raichur Road, Mahaboobnagar-509001. R/o H.No.3-7-21/1, Ravindra Nagar, Near Pochamma Temple, Mahaboobnagar-509001.
6 Mr. Janganolla Venkatesh Goud S/o Late Janganolla Venkappa Goud, Dob:23/03/1964, Occ:Prop, M/s Sri Durga Bhavani Kirana, General Stores, R/o Plot. No. 76 To 78, Flat. No.106, Krushi Residency, Father Balanagar, Old Alwal, Secundrabad-500011.
7. Mr Vadde Chiranjeevi S/o Vadde Ramulu, Dob:20/03/1984, W/as:Record Assistant, Emp.Code: 1706531, M V S Government Arts And, Science Degree College, Mahaboobnagar -509001, R/o H.No. 25-60, Nimmabavi Gadda, Badepally, Jadcherla, Mahaboobnagar Dist-509301.
8. Mr. Gaddam Anjaneyulu S/o Gaddam Eedanna, Dob:10/01/1967, W/as:A D C, Emp.Code:281341, O/o T.G.S.R.T.C, Mahaboobnagar. R/o H.No.6-62/1, Srinivasa Colony, Mahaboobnagar-509002.

Please take notice that the above Dispute is filed against you for Recovery of Rs.7,45,563/- (Seven Lakhs Forty Five Thousand Five Hundred Sixty Three Only) and the same is posted to 24/03/2026 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE at Hyderabad at 11:00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

// By Order Of The Deputy Registrar Of Chits/Arbitrator //
FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE AT HYDERABAD.
ABR.CF.NO H D. 258 OF 2025.

Between:-
M/S Margadarsi Chit Fund Private Limited, Hyderabad Branch, Rep By Its Foreman/Branch Manager ...**Petitioner/Disputant**
And
Mr. Raparthi Shyam & Others ...**Respondents/Opponents.**

1. Mr. Raparthi Shyam S/o Late Raparthi Yadagiri, Dob:23/03/1980, Occ:Prop, M/s Sri Ganesh Enterprises, (Medical Distributor) # 3-5-1094/15/2, Main Road, Pillar No.1171, Narayanaguda, Hyderabad-500020. R/o H.No.3-2-236/237, Venkatamma Nilayam, Opp:Shiv Mandir Lane, Nimboli Adda, Kachiguda, Hyderabad-500027.
2. Mr. Devireddy Mohan Reddy S/o Late Devireddy Venkatram Reddy, Dob:24/10/1970, Occ:Prop, M/s Sri Vineesh Enterprises, (Medical Distributor) R/o H.No. 10-75/2, Devi Gayathri Nagar, Road No1, Near Learning Tree School, Karmanghat, Hyderabad-500079.
3.Mr Mulinti Murali Mohan S/o Mulinti Bheemaiah, Dob:19/07/1973, Occ:Prop., M/s Nova Care Diagnostic, Services & Poly Clinic, # 105, Moghal Marc Building, Pillar.No.1151, Narayanaguda, Hyderabad-20. R/o H.No.2-3-16/A/18, Opp:CPL Main Gate, Jaiswal Garden, Amberpet, Hyderabad-13.
4. Mr Sangu Arun Kumar Varma S/o S.Hanumanth Rao, Dob:18/02/1977, Occ:Prop., M/S Sri Padmavathi, Pharmaceuticals, # 4-6-190/1, Ground Floor, Esamia Bazar, Koti Hyderbad-90. R/o Goutham Nagar, Near Sai Grammar School, B/S Venkateswra Swamy Temple, Dilsukhnagar, Hyderabad-500036.
5. Mr.Kavali Venugopal S/o Kavali Papaiah, Dob:21/06/1989, Occ:Prop., M/S Gayathri Diagnostic Centre, Shop No.5, Patel Complex, Market Yard Road, Near Vivekananda Statue Road, Parigi, Vikarabad-501501., R/o H.No.2-91/2, Teachers Colony, Lane Beside Reliance Trends, Opp:Indira Gandhi Statue, Parigi, Vikarabad-501501.
6. Mr. Chintakula Amarender S/o Ch.Pochappa, Dob:08/02/1971, W/As: Computor Operator, Emp. Code: 2542694, O/0 Commissioner & Director of Agriculture Marketing, 2nd Floor, T.S.Housing Board Builing, Urdu Galli, Himayath Nagar Hyderabad-29. R/o H.No.17-2-556, Kurmaguda, Beside Vivek Hospital, Saidabad Hyderabad-59.

Please take notice that the above Dispute is filed against you for Recovery of Rs. 15,18,215/- (Fifteen Lakhs Eighteen Thousand Two Hundred Fifteen Only) and the same is posted to 24/03/2026 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE at Hyderabad at 11:00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

// By Order Of The Deputy Registrar Of Chits/Arbitrator //
FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE AT HYDERABAD.
ABR.CF.NO HD. 259 OF 2025.

Between:-
M/S Margadarsi Chit Fund Private Limited, Hyderabad Branch, Rep By Its Foreman/ Branch Manager ...**Petitioner/Disputant**
And
M/s Manchester Men's Wear Rep Its Prop Mrs. Meenakshi Chowhan & Others ...**Respondents/Opponents.**

1. M/s Manchester Men's Wear Rep Its Prop Mrs.Meenakshi Chowhan W/o Late Raj Kumar Singh Chowhan, D/o Venkat Narasaiah, Dob:02/10/1968, Situated At, Shop. No.G-12 & 13, Omer Building, Kachiguda x Roads, Opp: H.P Petrol Bunk, Hyderabad-500027. R/o H.No.3-6-642, Flat. No.101, A.K.S.Residency, Street. No.9, Himayath Nagar, Hyderabad-500029.
2.Mr. Gudla Jeevan Kumar S/o Gudla Veerabhadraiah, Dob: 04/03/1982, Occ: Prop, M/s Sree Sohan Sai Grocerie Traders, #3-3-35 & 3-3-36, Shop No F-11, First Floor Omar Building The Mall, Kachiguda Station Road, Kachiguda Hyderabad-500027. R/o H.No. 1-9-12/4/0/B/A/2, Vasavi Nagar, Near By R DO Office, Azampura Medak-502110.
3. Mr. Baire Rajendra Prasad S/o Late Baire Venkata Narsaiah Dob: 31/12/1960, Occ: Prop, M/s Khadi Bazar, (Khadi Cotton Cloth Show Room) #5-1-759, Bank Street, Kothi Hyderabad-500095. R/o H.No. 1-8-701, Second Floor Padma Colony, Behind Andhra Bank Nallakunta Hyderabad-500044.
4.Mr. Vavuluru Rahul Chetan S/o Vavuluru Sudhakar Babu, Dob: 30/08/1981, Occ: Prop, M/s Induss Hospitals, Plot No. 35, # 23-93, Krishnaveni Nagar, Gaddiannaram, Dillsukhnagar, Hyderabad-500060. R/o Flat.No.302, N.S.Pride, Eden Gardens, Lane Beside Pista House, Ramkote Hyderabad-500001.
5. Mr. Talusani Venkateshwar Reddy S/o Late Talusani Narsimha Reddy, Dob: 05/04/1959, Occ: Managing Director, M/s TVR Reality Solutions, Private Limited, Regent Square Building, 2nd Floor, Above Hundai Car, Show Room, Gowlidoddi Hyderabad-500075. R/o Villa. No.32 Vivana Villas Beside Scoth Mart, Near HDFC Bank, Gandipet, Hyderabad-500075.

Please take notice that the above Dispute is filed against you for Recovery of Rs. 27,92,543/- (Twenty Seven Lakhs Ninety Two Thousand Five Hundred Forty Three Only) and the same is posted to 24/03/2026 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE at Hyderabad at 11:00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

// By Order Of The Deputy Registrar Of Chits/Arbitrator //
FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE AT HYDERABAD.
ABR.CF.NO H D. 260 OF 2025.

Between:-
M/S Margadarsi Chit Fund Private Limited, Hyderabad Branch, Rep By Its Foreman/ Branch Manager ...**Petitioner/Disputant**
And
Mr. Putti Vijay Kumar & Others ...**Respondents/Opponents.**

2. Mr. Midde Satya Narayana S/o Midde Jakkaiah, Dob:07/07/1948, Occ:Prop, M/s Laxmi Konark Precision, Technics, (MFG. OF DEFENCE ITEMS) Shed.No.11B, Type-1, Prashanth Nagar, I.E, Kukatpally, Hyderabad-500072. R/o Plot. No.240 & 242, Chinna Thokatta, Vanitha Colony, Opp: Hanuman Temple, New Bowenpally Hyderabad-500011.
4. Mr. Kasha Shankaraiah Nagaraj S/o Kasha Shankaraiah, Dob:15/07/1973, W/as:Civil Surgeon Specialist, Emp.Code:1839213, Medical & Health Department, Government of Telangana, Urban Health Centre, Ameerpet, Hyderabad-500038. R/o Flat.No.303, Block No.1, Vaddepally Enclave, Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad-500072.
5. Mrs. Putti Pushpa Latha W/o Putti Vijay Kumar, D/o Godugu Laxmi Narayana, Dob: 14/02/1971, Occ:Joint Property Holder, R/o H.No. 9-7-25/E/4, Villa.No.8 Sai Sagar Enclave, Near Manasarovar Villas, Hasmathpet, Trimulgherry, Secundrabad-500009.
6. Mrs. Pujari Haritha W/o Pujari Pujari Bharghav, Dob:12/08/1980, Occ:Joint Property Holder, R/o H.No.1-1-385, Flat.No.503, Purshotham Residency, Near Jagadamba Hospital, Gandhinagar, Hyderabad-500080.
7. Mr. Tirumala Partha Sarathi S/o Tirumala Krishnaiah, Dob:28/07/1985, W/as: Senior Assistant/Dava, Emp.Code:1444913, Chief Ministers Office, Dr.BR Ambedkar Telangana, Secretariat, 6th Floor, Hyderabad-500022. R/o H.No.8-6-1063, Venkata Ramana Colony, Hasthinapuram, Hayathnagar, Vanasthalipuram K.V. Ranga Reddy, Telangana-500070. Previous Office Address: O/o Panchayath Raj & Rural Development Extension Traning Center, Rajendra Nagar, Hyderabad.

Please take notice that the above Dispute is filed against you for Recovery of Rs. 11,80,955/- (Eleven Lakhs Eighty Thousand Nine Hundred Fifty Five Only) and the same is posted to 24/03/2026 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE at Hyderabad at 11:00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

// By Order Of The Deputy Registrar Of Chits/Arbitrator //
FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE AT HYDERABAD.
ABR.CF.NO HD. 262 OF 2025.

Between:-
M/S Margadarsi Chit Fund Private Limited, Hyderabad Branch, Rep By Its Foreman/ Branch Manager ...**Petitioner/Disputant**
And
Mr. Veerapuram Sudhakar & Others ...**Respondents/Opponents.**

1. Mr. Veerapuram Sudhakar S/O Veerapuram Dhanamaiah, Dob:01/04/1974, W/as: Senior Tech (C-W) Emp.Code: 2421E060075, O/% SSE/C&W/S.C Railway Mechanical Department, Coaching Depot Secundrabad-500003. R/o H.No.11-3-292/29/301, Flat.No.301, Plot.No.23, G.A. Residency, Opp: Masjid, Srinivas Nagar, Chilkalguda Secundrabad-500061.
2. Mr. Thunga Narasimha Srinivas S/o Late Thunga Narasimha, Dob:20/03/1978, W/as: Senior Tech (C-W) Emp.Code:2421E120037, O/o SSE/C&W/S.C. Railway, Mechanical Department, Coaching Depot, Secundrabad-500003. R/o QTR.No. 873/4, S.C. Railway Quarters, Mettuguda Near By Railway Hospital, Secundrabad-500017.
3. Mr. Joseph Christopher Peters S/o Bendict Peters, Dob:18/06/1976, W/as:Senior Tech (C-W)Emp. Code:24205611945, O/0 SSE/ C&W/S.C. Railway, Mechanical Department, Coaching Depot, Sec-bad. R/o H.No.12-5-55/67, Badam Apartments, Vijayapuri Colony, Opp:Railway Degree College, Tarnaka, Secundrabad-500017.
4. Mrs. Vanarasi Murthy Gayathri W/o Veerapuram Sudhakar, Dob: 27/07/1987, W/as: Tech (C-W Emp.Code:2421E060135, 0/0 SSE/C&W/S.C.Railway, Mechanical Department, Coaching Depot, Secundrabad-500003. R/o H.No.11-3-292/29/301, Flat No.301, Plot. No.23, G.A. Residency, Opp: Masjid Srinivas Nagar, Chilkalguda Secundrabad-500061.

Please take notice that the above Dispute is filed against you for Recovery of Rs.6,53,727/- (Six Lakhs Fifty Three Thousand Seven Hundred Twenty Seven Only) and the same is posted to 24/03/2026 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE at Hyderabad at 11:00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

// By Order Of The Deputy Registrar Of Chits/Arbitrator //
FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి కృషి : జడ్ఇఓ అంకమ్మరావు

విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను తిలకిస్తున్న భాష్యం విద్యా సంస్థల జడ్ఇఓ అంకమ్మ రావు తదితరులు

మలక్ పేట, మార్చ్ 9 , ప్రభాతవార్త: విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి చేస్తున్నామని భాష్యం హై స్కూల్ విద్యాసంస్థల జడ్ఇఓ అంకమ్మరావు పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ భాష్యం హై స్కూల్ బ్రాంచ్‌లో విద్య వైజ్ఞానిక ప్రదర్శనలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాష్యం విద్యా సంస్థల జడ్ఇఓ అంకమ్మ రావు, చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ సైదులు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పట్టుదల అంకితభావంతో బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో పలు అంశాలను ప్రదర్శించిన విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని అభినందించారు. ప్రిన్సిపల్ స్వర్ణకుమారి, లిటిల్ చాంప్స్ ప్రిన్సిపాల్ భానుమతి లు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను నిర్వహించడంలో భాష్యం విద్యా సంస్థలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిల్ షుక్ నగర్ భాష్యం పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వెంటనే రెవిన్యూ ట్రిబునల్స్‌ను ఏర్పాటు చేయాలి

-హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ తదితరులు

మలక్ పేట ,మార్చి 9, ప్రభాతవార్త: రాష్ట్రంలో భూ సమస్యల విషయంలో పెండింగ్ లో ఉన్న లక్షల మంది దరఖాస్తుల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ వెంటనే రెవిన్యూ ట్రిబ్యునల్స్ ను ఏర్పాటు చేయాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ పేర్కొన్నారు. గడ్డి అన్నారం కళ్యాణ్ నగర్ లోని తన కార్యాలయంలో పలువురు న్యాయవాదులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తీసుకువచ్చిన భూభారతి 2025 ద్వారా పలు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. కాగా భూభారతి సెక్షన్ 8 క్లాస్ 2 ప్రకారం ఎవరైనా దరఖాస్తుదారులు తమ భూముల విషయమై సందేహాలు, పరిష్కారాల కోసం ఆర్డీవో ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చును, అక్కడ సమస్య పరిష్కారం కాకపోతే కలెక్టరేట్ ట్రిబ్యు నల్ ను ఆశ్రయించవచ్చునని తెలిపారు. కానీ భూభారతిలోని ఈ సెక్షన్ ప్రకారం దరఖాస్తుల సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటివరకు ట్రిబ్యునల్స్ ను ఏర్పాటు చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మహిళలతోనే సమాజాభివృద్ధి : శ్రీనివాస్ గౌడ్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న లయన్ వనం యాదయ్య, లయన్ వనం వెంకటమ్మ, లయన్ గోట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్ తదితరులు

మలక్ పేట, మార్చ్ 9, ప్రభాతవార్త: మహిళలతోనే సమాజాభివృద్ధి అని లయన్ గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్, లయన్ వనం యాదయ్య, లయన్ వనం వెంకటమ్మలు పేర్కొన్నారు. మలక్ పేట్ రెవెన్యూ బోర్డ్ కాలనీలోని లయన్ లింగారెడ్డి నివాసంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. ఈనాడు మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా దీటుగా పనిచేస్తు న్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులు వైద్యులతో సమానం

పారిశుధ్య మహిళా కార్మికులను కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానిస్తున్న దృశ్యం...

కుషాయిగూడ, మార్చి 9, ప్రభాతవార్త

తమ ప్రాణాలను ఆరోగ్యాలను లెక్కచేయకుండా పారిశుధ్య పనులు చేస్తున్న జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు ప్రజల పాలిటి పారిశుధ్య వైద్యులతో సమానమని కాప్రా ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా నూతన కమిటీ అధ్యక్షులు జ్యోతిర్మయాచారి ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్ లో పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కాప్రా ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సీనియర్ జర్నలిస్టుల క్లబ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ మహిళ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి, ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్, కోశాధికారి వట్టిపల్లి సురేష్, ఉపాధ్యక్షులు పలుగుల పవన్, లక్కిడి బాల్రెడ్డి, కార్యదర్శిగా రోజా రాణి, కార్యనిర్వహణ కార్యదర్శి గడ్డమీద బాలరాజు గౌడ్ సీనియర్ జర్నలిస్టులు కేసి మోహన్, చంద్రమోళి, క్యాసాని సత్యనారాయణ, కడియాల రమేష్, సహదేవా చారి, ఉల్లోజు శ్రీనివాస్, గుమ్మడి హరిప్రసాద్, రుద్రగోని నర్సింగ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నాచారం ఎక్స్ రోడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వి.ఎస్. అహల్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పారుశుధ్య కార్మికులకు చీరెలను పంపిణీ చేస్తున్న రజిత పరమేశ్వర్ రెడ్డి ,తదితరులు

సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో మాజీ కార్పొరేటర్ల వినతి

ఎల్.బి.నగర్, మార్చి 9 ప్రభాతవార్త: డివిజన్ పరిధిలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ మహేశ్వరం నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. ఎల్బినగర్ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయా డివిజన్లకు సంబంధించిన ముఖ్యమైన ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎల్బీనగర్ జోనల్ జాయింట్‌కమిషనర్ కృష్ణకు మారికి వారు వినతి పత్రాన్ని అందజేశారు. దోమల నివారణ కోసం రెగ్యులర్ ఫాగింగ్ నిర్వహణ, లార్వా నివారణ చర్యలను మరింత పటిష్టంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తమ హాయంలో మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని, ఆయా పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. రోజురోజుకు పెరుగుతున్న వీధికుక్కల సమస్యతో పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పరిపాలన ప్రత్యేక అధికారుల ద్వారా కొనసాగుతున్నప్పటికీ అధికారులు సమన్వయ లోపంతో కాలనీ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్లో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ కార్పోరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, రంగ నరసింహగుప్త, కొప్పుల నరసింహారెడ్డి, లచ్చిరెడ్డి, నవజీవన్‌రెడ్డి, బిజెపి నాయకులు ధీరజ్‌రెడ్డి, చింతల సురేందర్, ఏనుగు శ్రీధర్‌రెడ్డి, సంతోష్, చౌకి సుమన్, మధు, సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోనల్ కార్యాలయం వద్ద మాజీ కార్పొరేటర్లు

పూడికతీత పనులు వేగవంతం .. పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత

-ఉప్పల్ జోన్‌లో రూ.700 కోట్లతో అభివృద్ధి పనులు : జెడ్ సి రాధిక గుప్తా

ఉప్పల్, మార్చి 9 ప్రభాతవార్త : ఉప్పల్ జోనల్ పరిధిలోని ఉప్పల్, కాప్రా, నాచారం, బోడుప్పల్, ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో సుమారు రూ.700 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటన్నా మని, వేసవిలో నాలాలు పూడికతీత, డ్రైనేజీ పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. శివారులోని బోడుప్పల్, ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో ఒక్కో సర్కిల్‌కు 500 కొత్త విద్యుత్ స్థంభాలు, వీధి దీపాలు పంపించామని తెలిపారు. బోడుప్పల్ మల్లికార్జుననగర్‌లో నీట మునిగిన కాలనీలకు మరోసారి సమస్య రాకుండా చూస్తున్నామని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పారిశుధ్యం, ఆరోగ్యం, విద్య, చెరువుల అభివృద్ధి తదితర పనులు తక్షణమే చేపడుతున్నామని ఆమె తెలిపారు. దోమల బెడద నివా రణకు ప్రస్తుతం ఉప్పల్‌లో ఉన్న ఎనిమిది ఫాగింగ్ మిషన్లకు తోడుగా మరో 8 కొత్త మిషన్లు తెప్పించామని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా తదితరులు

రూ.400 కోట్ల ఆస్తి పన్ను వసూలు లక్ష్యం : ఉప్పల్ జోనల్ పరిధిలో ఈ ఏడాది రూ.400 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉందని, ప్రస్తుతం పన్నుల వ సూలు వేగవంతంగా జరుగుతుందన్నారు. పన్నులు చెల్లిం చిన భవనాలు సీజ్ చేస్తున్నామని తెలిపారు. తక్కువ పన్ను చెల్లిస్తున్న భవనాలను ఏప్రిల్ నుంచి గుర్తించి పన్నులు వేస్తామని తెలిపారు. బోడుప్పల్, పీర్జాదిగూడలలో రూ.110 కోట్లతో యుజిడి పనులు జరుగుతున్నాయని, ఎన్ఎస్‌డిపి కింద కూడా పనులు చేపట్టామని తెలిపారు. జోనల్ పరిధి లో సుమారు 20 వరకు చెరువులు ఉన్నాయని, ఇప్పటికే హైడ్రా నల్ల చెరువును అభివృద్ధి చేస్తుందని, మిగిలిన చెరు వులలో గుర్రపు డెక్క తొలగిస్తున్నామని తెలిపారు. అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని, సిబ్బందిని కూడా త్వరలోనే మార్చుతామని ఆమె స్పష్టం చేశారు.

బిఆర్ఎస్‌కు మేకల దంపతుల గుడ్‌బై.. బిజెపిలో చేరిక

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని జిల్లెలగూడ గ్రామానికి చెందిన పూర్వ సరూర్‌నగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేకల రవీందర్‌రెడ్డి ఆయన సతీమణి మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ మేకల విజయలక్ష్మిలు ఆ పార్టీని వీడి బిజెపిలో చేరారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో తెలంగాణ బిజెపి అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు, చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్‌ల సమక్షంలో వారు తమ వర్గీయులతో కలిసి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మేకల రవీందర్‌రెడ్డి, విజయలక్ష్మి దంపతులకు బిజెపి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మీర్‌పేట్ కార్పొరేషన్ సెక్టార్ 2 బిజెపి అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ యెల్మేటి దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు డాక్టర్ మల్లారెడ్డి, మద్ది రాజశేఖర్‌రెడ్డి, సూల ప్రభాకర్, గాజుల మధు, రాత్లావత్ నీలా రవినాయక్, సిద్దాల శ్రీనివాస్, ద్యాసాని తిరుపతిరెడ్డి, బచ్చనమోని కాశీరాం యాదవ్, అమర్‌నాథ్‌రెడ్డి, జగన్ ముదిరాజ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పార్టీని వీడడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి: మేకల రవీందర్‌రెడ్డి

తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి రాకముందే 2014 లో పార్టీలో చేరిన తాను 12 సంవత్సరాల తర్వాత ఆ పార్టీని వీడడానికి ఎన్నో కారణాలు ఉన్నాయని మేకల రవీందర్‌రెడ్డి స్పష్టం చేశారు. తన సతీమణి విజయలక్ష్మితో కలిసి సోమవారం జిల్లెలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్, బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో కంటే మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ఇంటి పన్నులు ఎక్కువగా ఉన్నా బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏ మాత్రం తగ్గించలేదని అన్నారు. 30 సంవత్సరాల పాటు రాజకీయాల్లో ఉన్న తాను ఏ పార్టీలో ఉన్నా ఎక్కడా అవినీతి చేయలేదని ఆయన స్పష్టం చేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లో అభివృద్ధి అంతగా లేదనీ ప్రజలపై పన్నుల భారం ఉందని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కంటే బిజెపి పైనే నమ్మకంతో తాను ఆ పార్టీలో చేరానని ఆయన వెల్లడించారు. పన్నుల తగ్గింపు కోసం బిజెపి ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తులసి ముఖేష్ ముదిరాజ్, సిద్దాల శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్‌రావు సమక్షంలో బిజెపిలో చేరిన మాజీ కార్పొరేటర్ మేకల విజయలక్ష్మి రవీందర్‌రెడ్డి దంపతులు

రూ 3 కోట్ల 15 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తుర్కయంజాల్ మార్చి 9, ప్రభాతవార్త : ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్-తొర్రూర్ డివిజన్‌లో కమ్మగూడ శివాజీ నగర్ పరిధి 22వ వార్డులో సోమవారం అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మాజీ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వహిస్తున్న 7వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యేకు ఆలయ ప్రధాన పూజారి వేద మంత్రాలతో భాజా భజంత్రీలతో ఆలయంలోకి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హెచ్ఎండిఏ నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్లకు, సీసీ రోడ్లకు రూ.3 కోట్ల 15 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సాగర్ హైవే కమ్మగూడ వివేకానంద చౌరస్తా నుండి తొర్రూర్ హెచ్ఎండిఏ లేఔట్ వరకు బీటీ రోడ్ల నిర్మాణం, అలాగే కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి సుదర్శన్ నగర్ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, జిహెచ్ఎంసి పరిధిలోని తుర్కయంజాల్ ప్రాంతంలోని అన్ని వార్డులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, మాజీ కౌన్సిలర్ కాకుమాను సునీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ భీమ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఒర్సు శ్రీనివాస్, వంగేటి గోపాల్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, వెంకటరావు, వెంకటేష్ యాదవ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో ముమ్మరంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.సరస్వతి ఆధ్వర్యంలో వివిధ డివిజన్లలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా డివిజన్లలోనున్న ప్రభుత్వ పాఠశాల లు, డిగ్రీ కాలేజీ, దావూద్‌ఖాన్‌గూడ బస్తీ దవాఖాన, రాజీవ్ గృహకల్ప బస్తీ దవాఖాన, నాదర్‌గుల్ ప్రభుత్వ పాఠశాల, చింతల్‌కుంట, భాగ్యకళానగర్, జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్మాస్‌గూడ సిఎంఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులు డిసి పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్లలో పరిశుభ్రతకు ప్రజలు ప్రాధాన్యతనిచ్చి తడి, పొడి చెత్తలను వేరు చేసి స్వచ్ఛ ఆటోల సిబ్బందికి ఇవ్వాలని ఆమె ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డిఇఇ అభిన య్‌కుమార్, ఎఇ గంగా ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ వంకా యల యాద గిరి, జూనియర్ అసిస్టెంట్ నర్సింహ, పర్యా వరణ ఇంజనీర్ రాము, సానిటేషన్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న బడంగ్‌పేట్ డిసి సరస్వతి

ప్రశాంతిహిల్స్ ఫేజ్-4లో ఘనంగా మహిళా దినోత్సవం

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ సర్కిల్‌లోని ప్రశాంతిహిల్స్ డివిజన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రశాంతిహిల్స్ ఫేజ్-4 కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరే టర్ ముద్దా పవన్‌కుమార్ సహకారంతో వేడుకలను నిర్వ హించారు. ఈ సందర్భంగా మహిళలు కేకులు కట్ చేసి వేడుకలు జరిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా కాలనీ మహిళలకు కాలనీ అధ్యక్షుడు డి.కృష్ణ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.



మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ప్రశాంతిహిల్స్ ఫేజ్ 4 కాలనీ మహిళలు

ఉత్తరాఖండ్ సేవా సమితి మహిళా శక్తి బృందం ఆధ్వర్యంలో సఫిల్‌గూడలోని జీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో మల్కాజిగిరి వినాయక్‌నగర్ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ సి. రాజ్యలక్ష్మి , నేరేడ్మెట్ డివిజన్ న్యాయవాది మరియు బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి వి. ప్రసన్న నాయుడు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బీరప్ప స్వామి కామరాతి దేవతల కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్, మార్చి 9 ,ప్రభాతవార్త

అధిబట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ పరిధి మన్నెగూడ ఏంఎంకుంటలో కురుమ సంఘం అధ్యక్షులు గురిగె నరసింహ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవతల కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి కురుమ బంధువులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, సీనియర్ నాయకులు ధనరాజ్ గౌడ్, సామ భీమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, మాజీ కౌన్సిలర్ కాకుమాను సునీల్, మర్రి మహేందర్ రెడ్డి, మేతరి దర్శన్, వంగేటి గోపాల్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ఆర్వో శ్రీనివాస్ ,పెద్ద కురుమ వస్పరి మల్లేష్, సెల్వోజీ కురుమ, గుండా యాదగిరి కురుమ, కంచ శ్రీకాంత్ కురుమ, కదారి వెంకటేష్ కురుమ, కొంగళ్ళ శివయ్య కురుమ, గురిగె బాబు కురుమ, పట్నం సాయిలు కురుమ, కోసిక నరసింహ కురుమ, బండ సురేష్ కురుమ, రమేష్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన ప్రిన్సిపాల్ డా. బండి రాజుకు ఘన సన్మానం

నేరెడ్‌మెట్ మార్చి 9,ప్రభాతవార్త : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా టీజీసీటీఏ (టీజీసీటా) అధ్యక్షుడు డాక్టర్ బ్రిజేష్ వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా టీజీసీ టీఏ కార్యదర్శి డాక్టర్ బి. శ్రీనివాస్ గౌడ్, సంఘ బాధ్యులు డాక్టర్ పుట్ట సుభాష్ రెడ్డి హాజరై డాక్టర్ బండి రాజు విద్యా రంగానికి అందించిన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్. యాదగిరి, డాక్టర్ జి. ఎన్. జగన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజేశ్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ గుణాకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవిరాజు మాట్లాడుతూ బండి రాజు నాయకత్వంలో కళాశాల విద్యా, పరిపాలనా రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు. సన్మానానికి స్పందించిన డాక్టర్ బండి రాజు తనపై చూపిన ప్రేమాభిమానాలకు అధ్యాపకులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల అభివృద్ధికి అందరి సహకారం అవసరమని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభ్యున్నతికి కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు.

బిసిలకు అన్ని విధాలుగా న్యాయం చేయాలి : నర్సింహ

డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నర్సింహ తదితరులు

హుడాకాంప్లెక్స్,9 మార్చి, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకపై జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించి బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేయలని సీపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు బాతరాజు నర్సింహ డిమాండ్ చేశారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే స్పందిచాలని కోరుతూ బీసీ హక్కుల సాధన సమితి అధ్వర్యంలో సరూర్‌నగర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ భానుప్రకాశ్‌కు సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ బీసీలు పెద్ద జనాభాలో ఉన్నప్పటికి, వారికి సమానమైన న్యాయం జరగడం లేదని అందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసి హక్కుల సాధన సమితి పిలుపు మేరకు మార్చి 20న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు 50,000కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర నామినేటెడ్ పదవుల్లో, త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నకల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి కన్వీనర్ జిల్లెల కృష్ణ,ఎం.డి. ఇస్మాయిల్ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు పట్ల హనుమాన్ భక్తుల హర్షం

ర్యాలీ నిర్వహిస్తున్న కొత్తకాపు రవీందర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 8 ప్రభాతవార్త: సైదాబాద్ మెయిన్ రోడ్డుకు ఆనుకుని రెడ్డి బస్తీలో ఉన్న శ్రీ హనుమాన్ మందిరానికి చెందిన స్థలం మొత్తం దేవాలయానికే చెందుతుందని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో దేవాలయ భక్త కమిటీ అధ్యక్షుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సైదాబాద్ మెయిన్ రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే హైకోర్టులో దేవాలయం పక్షాన తీర్పు రావడం జరిగిందని, నేడు సుప్రీంకోర్టులో కూడా దేవాలయం పక్షానే తీర్పు రావడం జరిగిందన్నారు. అందరి సహకారంతో భవ్యమైన హనుమాన్ మందిరం నిర్మాణం జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, విహెచ్‌పి నాయకులు గుర్రం జైపాల్‌రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, గుర్రం మోహన్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కూసూరు సహదేవ్ యాదవ్, కడారి రాంకుమార్, బిఆర్ఎస్ నాయకులు కొరుదు భూమేశ్వర్, బస్తీ వాసులు ముద్దం అంజిరెడ్డి, యశ్వంత్‌రెడ్డి, ముద్దం శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌పివి టీకా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి

కార్యక్రమంలో పల్గొన్న మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి

తార్నాక, మార్చి 9 ప్రభాతవార్త : బాలికలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ టీకాను 14 ఏళ్ల వయస్సు గల బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం లాలాపేటలోని పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన హెచ్‌పీవీ టీకా పంపిణీ కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్తిక చంద్రారెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మార్కెట్‌లో దాదాపు రూ.4 వేల విలువ చేసే ఈ వ్యాక్సిన్‌ను కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. .ఈ కార్యక్రమంలో స్వరూప గౌడ్, కనికట్ల హరి, అనిత, సత్యవతి, డివిజన్ అధ్యక్షులు ఉపేందర్ యాదవ్, వీరన్న, వేణు యాదవ్ తది తర సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు. అలాగే డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయశ్రీ, లాలాపేట ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ లావణ్య, డాక్టర్ వందనతో పాటు వైద్య సిబ్బంది హాజరయ్యారు.

సిఎం సహాయనిధితో పేదలకు లబ్ధి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 8 ప్రభాతవార్త: సిఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ధి చేకూరుతుందని ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ పవన్‌పురి కాలనీకి చెందిన దివ్య కడుపునొప్పికి సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసి తమ ఆర్థిక పరిస్థితిని వివరించి వైద్యం కోసం సహాయం చేయాలని కోరడంతో ఆయన వెంటనే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. ఈ క్రమంలో సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.2లక్షల ఎల్.ఓ.సి చెక్కును సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా దివ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని, నాణ్యమైన, అధునాతన వైద్య సేవలు పొందడానికి సిఎం సహాయనిధి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గండికోట శ్రీనాథ్, మణి, యశ్వంత్, శివ, సాయి, తరుణ్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ విద్యార్థులకు మంత్రి దామోదర చెక్కుల పంపిణీ

ఎంబిబిఎస్ విద్యార్థులకు చెక్‌లు అందజేస్తున్న రాష్ట్ర మంత్రి దామోదర రాజనరసింహా, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 9 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలో వైద్య విద్య చదువుకుంటున్న విద్యార్థులకు చేయూత అందిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి అభినందనీయమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన 15 మంది ఎంబిబిఎస్ విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా చెక్‌లు అందజేశారు. అనంతరం జరిగిన కార్క్రమంలో ఆయన మాట్లాడుతూ బిఎల్ఆర్ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్ట డం హర్షనీయమన్నారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించి పేరు తీసుకుని రావాలని సూచించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హా మీ మేర కు ఎంబిబిఎస్ ర్యాంక్ సాధించిన ప్రతి ఒక్కరికి ఫీజు చెల్లిస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ప్రభుదాస్, గంధం నాగేశ్వర్‌రావు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎం.రజితరెడ్డి

రామంతాపూర్‌లో మహిళలకు బహుమతులు అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ రజితరెడ్డి తదితరులు

రామంతాపూర్, మార్చి 9 ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందముల రజితరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ కెకెఆర్ గార్డెన్‌తోపాటు, రామంతాపూర్ ఇందిరానగర్ లో జరిగిన మహిళ దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ ఉమెన్స్ వింగ్స్ అధ్యక్షురాలు ప్రసన్న, గోన పిలిప్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ బిషప్ సంధ్య ఆనంద్, గణమ్మ, దయానంద, ఇమాన్యుల్ పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కుషాయిగూడ, మార్చి 9 ప్రభాతవార్త : పారిశ్రామిక ఉత్పత్తు లు విక్రయించుకు నేందుకు, ప్రదర్శించేందుకు ఎగ్జిబిషన్లు ఎంత గానో ఉపయోగపడుతాయని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి పారిశ్రామికవాడలోని సిఐఎ అడిటోరియంలో చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్ఎస్ఎమ్ఎ ఎగ్జిబిషన్ 2026ను సిఐఎ అధ్యక్షుడు డి.శ్రీనివాసరెడ్డి, టిఫ్ అధ్యక్షుడు కొండవీటి సుధీర్ రెడ్డి, చర్లపల్లి ఐలా అధ్యక్షుడు గోవిందరెడ్డిలతో కలసి ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా హజరయ్యారు. ఈసందర్భంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సిఐఎ కార్యదర్శి మోహన్, చర్లపల్లి ఐలా ఉపాధ్యాక్షులు తాటి శ్రీనివాస్, పారిశ్రామికవేత్తలు కట్టంగూరిహరీష్ రెడ్డి మిరుపాల గోపాల్ రావు,సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి , సిఐఎ కమిటి వైసుధాకర్ రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డి , గంగాధర్ బాబు , కమిటి సభ్యులు పారిశ్రామికవేత్తలు తదిరతులు పాల్గొన్నారు.